వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 136 విశాఖపట్నం, 08 మార్చి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఆర్థిక క్రమశిక్షణ దిశగా భారత్ : ప్రధానమంత్రి

విజయవాడ, (పీఐబీ): 'వృద్ధి అవకాశాల ను సృష్టించడం కోసం ఆర్థిక సేవ ల సామర్థ్యాన్ని అధికం చేయడం' అనే అంశం పై ఏర్పాటైన బడ్జెటు అనంతర కాల వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్య క్రమాలను ప్రభావ వంతమైన టువంటి రీతి లో అమలు చేయడం కోసం ఆలోచనల ను మరియు సూచనల ను అహ్వానిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బడ్జెటు అనంతర కాల వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ పదో వెబినార్.

ఈ కార్యక్రమం లో పాలుపంచు కొన్న వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ బడ్జెటు అనంతర కాల వెబినార్ల ద్వారా బడ్జెటు అమలు ప్రక్రియలో సామూహిక యా జమాన్యం కోసం మరియు సమాన భాగస్వామ్యం కోసం ప్రభుత్వం బాట ను పరుస్తోంది అన్నారు. ఈ వెబినార్ లలో స్టేక్ హోల్డర్స్ వ్యక్తం చేసిన టువంటి అభిప్రాయాల కు మరియు సూచనల కు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

కరోనా మహమ్మారి కాలం లో భారతదేశం అవలంబించిన కోశ విధా నం మరియు ధన సంబంధి విధా నంల యొక్క ప్రభావాన్ని, గడచిన తొమ్మిది సంవత్సరాల లో భారతదేశం ఆర్థిక వ్యవస్థ తాలూకు పునాదుల ను బలపరచడం లో ప్రభుత్వం యొక్క ప్రయాసల ను యావత్తు ప్రపంచం గమనించి కొనియాడిందని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశానికేసి ప్రపంచం అనుమానపు దృష్టి ని సారించిన కాలం ఉండింది అని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు పస్తూ, భారతదేశం ఆర్థిక వ్యవస్థ ను గురించిన చర్చ లు తరచు గా ప్రత్య తో మొదలై ప్రశ్నతో ముగిసేవి అన్నారు. ఆర్థిక పరమైన క్రమశిక్షణ లో, పారదర్శకత్వం లో మరియు సమ్మిళిత వైఖరి లో వచ్చిన మార్పుల ను గురించి ఆయన ప్రముఖం గా ప్రస్తావిస్తూ, చర్చ యొక్క ఆరంభం లోను, ముగింపు లోను తలెత్తిన ప్రశ్నార్థకం స్థానం లోకి విశ్వాసం మరియు ఆపేక్ష ల వచ్చి చేరాయి అని పేర్కొన్నారు. ఇటీవలి కార్యసాధ నల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, "ప్రస్తుతం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో ఒక ప్రకాశవంతమైనటువంటి స్థానం గా వ్యవహరించడం జరుగుతోంది." అన్నారు. భారతదేశం జి-20 కి అధ్యక్షత ను వహిస్తున్న విషయాన్ని కూడా ఆయన ప్రముఖం గా ప్రకటిస్తూ, 2021-22 సంవత్సరం లో దేశం లోకి అత్యధిక స్థాయి లో ఎఫ్ డిఐ తరలివచ్చింది అన్నారు. ఈ రాశి

లో ఒక పెద్ద భాగం తయారీ రంగం లోకి ప్రవహించింది అని ప్రధాన మంత్రి చెప్పారు. గ్లోబల్ సప్లయ్ చైన్ లో భారతదేశాన్ని ఒక ముఖ్యమైన భాగం గా మలచేటటువంటి పిఎల్ఐ పథకాన్ని వినియోగించుకోవడం కోసం దరఖాస్తు లు వెల్లువెత్తుతున్నాయి అని ఆయన నొక్కిచెప్పారు. ఈ అవకా శాన్ని పూర్తి స్థాయి లో సద్వినియోగ పరచుకోండి అంటూ ప్రతి ఒక్కరి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారతదేశం నూతన సామర్థ్యా ల తో ముందుకు సాగుతూ ఉన్నందువల్ల భారతదేశ ఆర్థిక జగతి లో భాగం గా ఉన్న వారి యొక్క బాధ్యత పెరిగిపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు. వారు ప్రపంచం లో ఒక పటిష్టమైనటువంటి ఆర్థిక వ్యవస్థ ను కలిగివున్నారు. అంతేకాదు, ఎనిమిది- పది సంవత్సరాల కిందట పతనం అంచు లో ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థ లాభాల దశ కు చేరుకొంది అని ఆయన శ్రోతల కు వివరించారు. అలాగే ధైర్యంతో, స్పష్టత తో మరియు విశ్వాసంతో విధాన నిర్ణయా లను తీసుకుంటున్న ప్రభుత్వం సైతం ఉంది అని ఆయన అన్నారు. "భారతదేశం బ్యాంకింగ్ వ్యవస్థలోని బలం తాలూకు ప్రయోజనాలు ప్రజల లో సాధ్యమైనంత ఎక్కువ మంది కి చేరాలి అనేది ఇప్పటి కాలం యొక్క అవసరంగా ఉంది" అని అహ్వాని తుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి పేర్కొన్నారు. సూక్ష్మ, లఘు, మధ్య తరహా వాణిజ్య సంస్థ ల (ఎమ్ఎస్ఎమ్ఇస్) రంగాని కి ప్రభుత్వం అందిస్తున్న సమర్థన ను గురించి ప్రధాన మంత్రి ఒక ఉదాహ రణ ను ఇస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థ పీలయినన్ని ఎక్కువ రంగాల కు సేవ ను అందించాలని సూచించారు. "కరోనా కాలం లో ఒక కోటి ఇరవై లక్షల ఎమ్ఎస్ఎమ్ఇ స్ ప్రభుత్వం వద్ద నుండి పెద్ద ఎత్తున సాయాన్ని అందుకొన్నాయి. ఈ సంవత్సరం బడ్జెటు లో ఎమ్ఎస్ఎమ్ఇ రంగాని కి అదనం గా 2 లక్షల కోట్ల రూపాయల అనుబంధ పూచీకత్తు అవసరపడ నటువంటి, హామీ కలిగిన పరపతి కూడా అందింది. మన బ్యాంకు లు ఎమ్ఎస్ఎమ్ఇ ల చెంతకు పోయి వాటికి తగినంత ఆర్థిక సహాయాన్ని అందించడం ఇప్పుడు ఇక చాలా ముఖ్యం" అని

(మిగతా 2లో)

మార్చి 14 నుండి అసెంబ్లీ సమావేశాలు

ఏపీలో వైసీపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ షెడ్యూల్ ప్రకటించి మరి సంక్షేమ పథకాల నిధులు విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ ఏడాది మార్చి నెలలో నిధుల విడుదలకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఆటంకంగా మారింది. ఈ నేపథ్యంలో తేదీల్ని మారుస్తూ కొత్త తేదీల్ని ప్రభుత్వం ఇవాళ ప్రకటించింది.

మార్చి, ఏప్రిల్ నెలల్లో అమలు చేసే సంక్షేమ పథకాల తేదీల్ని ప్రభుత్వం గతంలోనే షెడ్యూల్ రూపంలో విడుదల చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇందులో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవాళ మరోసారి అధికారులతో సంక్షేమ క్యాలెండర్ పై సమీక్షించిన వైఎస్ జగన్.. కొత్త క్యాలెండర్ విడుదలకు అమోదం తెలిపారు. దీని ప్రకారం మార్చి, ఏప్రిల్ నెలల్లో విడుదల చేసే పథకాలు, నిధుల వివరాలు ప్రకటించారు.

మార్చి, ఏప్రిల్ నెలల్లో అమలు చేసే సంక్షేమ పథకాల తేదీల్ని ప్రభుత్వం గతంలోనే షెడ్యూల్ రూపంలో విడుదల చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇందులో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవాళ మరోసారి అధికారులతో సంక్షేమ క్యాలెండర్ పై సమీక్షించిన వైఎస్ జగన్.. కొత్త క్యాలెండర్ విడుదలకు అమోదం తెలిపారు. దీని ప్రకారం మార్చి, ఏప్రిల్ నెలల్లో విడుదల చేసే పథకాలు, నిధుల వివరాలు ప్రకటించారు.

ఎన్నికల కోడ్‌తో సంబంధం లేని కారణంగా మార్చి 10నుంచి మధ్యాహ్న భోజనంతోపాటుగా రాగిజావ అమలు ప్రారంభం కానుంది. మార్చి 14 నుంచి అసెంబ్లీలో సమావేశాల నిర్వహణకు నిర్ణయించారు. టీఏసీ సమావేశంలో సమావేశాల షెడ్యూలు ఖరారు కానుంది. మార్చి 18 సంపూర్ణ ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం జగనన్న విద్యాదీవెన లబ్ధిదారుల ఖాతాల్లోకి డీబీటి పద్ధతిలో నగదు జమ చేయబోతున్నారు. మార్చి 22న ఉగాదిరోజున ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల పేర్లు ప్రకటిస్తారు. వీరికి ఏప్రిల్ 10న అవార్డులు, రివార్డులు అందచేస్తారు.

అలాగే మార్చి 23న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభం కానుంది. మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకూ వైయస్సార్ ఆసరా పథకం కింద నిధులు విడుదల చేస్తారు. ఏప్రిల్ 5 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది. మార్చి 31న జగనన్న వసతి దీవెన నిధులు విడుదల చేస్తారు. ఏప్రిల్ 6న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తారు. ఏప్రిల్ 10న వాలంటీర్లకు సన్మానం చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 18న ఉబీసీ నేస్తం పథకం నిధులు విడుదల చేస్తారు.

సమాజ ప్రగతిలో మహిళల పాత్ర ప్రశంసనీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజ ప్రగతిలో మహిళలు పాత్ర అత్యంత ప్రశంసనీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే. సుభద్ర లు కొనియాడారు. మంగళవారం ఇక్కడ డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ కార్యవర్గం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది.. ఈ కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి, జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, జిసిసి చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి ,, జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ కొండ రమాదేవి , బ్రహ్మ కుమారీస్ ప్రతినిధి బీకే రామేశ్వరులు పాల్గొని మాట్లాడారు

మహిళలను ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారన్న పురాణ ఇతిహాస కథనాన్ని మేయర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. నింగిలో సగం, నేలపై సగం అన్నట్లు ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో కూడా ఎనలేని ఆర్థిక పురోగతి సాధిస్తున్నారని వీరంతా పేర్కొన్నారు. . అదేవిధంగా పురుషులు సహకారం లేనిదే మహిళలు కూడా పూర్తిగా రాణించలేరని కాబట్టి పరస్పర అవగాహనతోనే వీరు ముందుకు సాగాలన్నారు. నిరంతరం సమాజాభివృద్ధి కోసం పాటుపడుతున్న వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సేవలను వీరంతా కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రతి ఏట క్రమం తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఒక రోజు ముందుగానే ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. తమ కార్యవర్గం హయాంలో మహిళలకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రతి ఏట వారిని సత్కరించుకుంటూ వస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తమ పాలకవర్గ హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. కార్యదర్శి దాడి రవికుమార్ మాట్లాడుతూ. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రా కో ఆర్డినేటర్, వైస్ ప్రెసిడెంట్ ఆర్ నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికి మాట్లాడుతూ అన్ని పండు గులతో పాటు ఇతర సంక్షేమ కార్య క్రమాలు నిర్వహించిన ఘనత తమకే దక్కుతుందన్నా రు... ప్రింట్, ఎలక్ట్రాని క్ మీడియా రంగాల్లో సేవలందించిన వారితో పాటు ముగ్గులు, పాటలు పోటీలు లో విజేతలు, అతిథులను కలిపి మొత్తం 32 మంది మహిళలు ను ఘనముగా సత్కరించారు.. కార్యక్రమములో కార్య వర్గ సభ్యులు పి. వరలక్ష్మి, ఇరోతి ఈశ్వర రావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, గయాజ్, శేఖర మంత్రి తదితరులు పాల్గొన్నారు.. తొలుత స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి..

'దిశ' అధికారులచే విద్యార్థినులకు పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2023 సందర్భంగా దిశా పోలీసు వారు వివిధ కళాశాల యాజమాన్యాలకు రెండు రోజుల ముందు వ్యాసరచనల పోటీ పరీక్షల కోసం ఆహ్వానం ఇవ్వటం జరిగింది.

ఈ రోజు నారాయణ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతి కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు చొప్పున పాల్గొనటం జరిగింది.

ఈ పోటీలో భాగంగా - ఆధునిక కాలంలో మహిళల పాత్ర , స్థిరమైన రేపటి కోసం నేడు స్త్రీ -పురుషుల సమానత్వం, మహిళా భద్రత - రక్షణ కొటేషన్లు మరియు మహిళా సాధికారత లోగో పై వ్యాసరచన పోటీ నిర్వహించటం జరిగింది.

నగర పోలీసు కమిషనర్ శ్రీ సిహెచ్. శ్రీకాంత్, ఐ.పి.ఎస్., గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్యాసరచన పోటీలలో విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు ఇవ్వనున్నారు.

మౌళిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తున్న మౌళిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగంలో పైథాన్ ప్రోగ్రామింగ్‌పై శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. విద్యార్థులను వర్తమాన పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలతో సుసంపన్నం చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రతీ విద్యార్థి తన సామర్థ్యాలను, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. అనంతరం విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ఫొగోగ్రామెట్రీ ప్రయోగశాలను సందర్శించారు. ఎంతో ప్రత్యేకత కలిగిన జియో ఇంజనీరింగ్ విభాగంలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా, ఆవిష్కర్తలుగా మారాలన్నారు. యూనివర్సిటీ గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వర్సిటీ పరంగా విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పజీర్ మహ్మద్, విశ్రాంత ఆచార్యులు ఆచార్యులు కె.నాగేశ్వర రావు, డాక్టర్ విక్టర్ బాబు, డాక్టర్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన వార్షిక క్యాలెండర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఎథ్నికేవేర్‌లో సందడి....

ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో మంగళవారం నిర్వహించిన ఎథ్నికేవేర్ డే సందడిగా సాగింది. విభాగ ఆచార్యులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి సైతం సాంప్రదాయ వస్త్రధారణలో విభాగానికి హాజరయ్యారు. విద్యార్థులతో& కలసి ఆత్మీయంగా మాట్లాడారు.

పోలీస్ అధికారులచే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం సిటీ పోలీస్ వారు పోలీస్ బెరెక్స్ వద్ద గల పోలీస్ కళ్యాణ మండపం నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా నగర పోలీస్ కమిషనర్ గారి సతీమణి ch. విజయ లక్ష్మి, డీసీపీ-1(ఎల్&ఓ) సతీమణి శ్రీమతి అనిషా గరుడ్, Dcp-2(ఎల్&ఓ) సతీమణి కే.లతా రెడ్డి డివిజన్ పోలీస్ హాస్పిటల్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ పి.పద్మజ, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ Dr.సుభద్ర, ఆక్షయ హాస్పిటల్ Dr. గీతా శ్రీకాంత్ మరియు ఉమెన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ,మహిళా పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

ప్రీ మెడికల్ క్యాంపు ను ఉద్దేశించి ముఖ్య అతిథి సిహెచ్.విజయ లక్ష్మి మాట్లాడుతూ పూర్వ కాల పద్ధతులు పాటిస్తూ మట్టి కుండలలో వంటకాలు చేయటం ఆరోగ్యానికి ఉత్తమమనీ అలా పాటించడం వలన కరోనా వంటి వైరస్ బారిన తాము పడలేదని, అలాగే మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటంతో అధిక ఒత్తిడికి లోనవుతామనీ, ఎలక్ట్రానిక్ పరికరాలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలి అని తెలిపారు.

నగర పోలీసు కమిషనర్ శ్రీ సిహెచ్. శ్రీకాంత్, ఐ.పి.ఎస్., గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మెడికల్ క్యాంపులో మహిళా సిబ్బంది, పోలీసు మహిళా కుటుంబ సభ్యులు, మహిళా పోలీసులు సుమారు 300 మంది హాజరయి, క్యాన్సర్ సంబంధిత పరీక్షలు, గైనిక్ పరీక్షలు మరియు ఇతర పరీక్షలు చేయించు కోవటం జరిగినది.

ముఖ్యమంత్రికి ఆచార్య చలం లేఖ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో జోనల్ వ్యవస్థ అమలు చేయాలని, ఆర్టికల్ 371 డి ప్రకారం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ విసి ,పూర్వ యుపిఎస్సి సభ్యులు ఆచార్య కె యస్.చలం లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఇటీవల విశాఖపట్నం లో తమ ఆధ్వర్యం లో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు లో 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం సుభ పరిణామం. అందుకు మీకు అభినందనలు - యిదే సందర్భం లో ఉత్తరాంధ్రలో జరుగుతున్న వలసల గూర్చి మీ దృష్టికి తీసుక రావా లని వీటిని నిరోధించే శక్తి మీకే వుందని మా మనవి. ఉత్తరాంధ్రలో జరుగు తున్న పారిశ్రామికీకరణ ఈ ప్రాంత ప్రజల వలసలను ఆపలేదు. యింకా కొనసాగుతూనే వున్నాయి . డిగ్రీలు చదువుకున్న విద్యార్థులు కూడా వలసలు పోతున్నారు. లేదంటే చిన్న చిన్న ఉద్యోగాలలో ఎటు కాని బ్రతుకు వెళ్ళ దీస్తూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. స్థానికంగా లభిస్తున్న ఉద్యోగాలలో యితర ప్రాంతం వారు మోతుబరులు ఎగసేసుకు పోతుంటే దిక్కుతోచక స్థానికులు ఎదురు చూస్తున్నారు. యిదే సందర్భం లో గతం లో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం లో 371D ని చేర్చి ప్రాంతీయ మండలు ఉద్యోగాల్లో స్థానికులకు వెసులు బాటు కల్పించింది.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై గిరిజన నేతల ఆందోళన

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అనంతగిరి మండల న్యూస్ తేదీ 07/03/2023న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు మల్లికార్జున ఖర్గే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఆదేశాల మేరకు ఆనాడు మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ దేశ ప్రజల కోసం జాతీయ బ్యాంకులు విమానాశ్రయాలు .ఎల్.ఐ.సి రైల్వే. హెచ్పీసీఎల్ బిపిసిఎల్. వివిధ సంస్థలను విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేశపెట్టింది ఈనాడుకేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ బ్యాంకులు ఎల్ఐసి రైల్వే విశాఖ ఉక్కు పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్నందుకు బడాబాబులు కబేరులకు అధాని అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడానికి నిరసిస్తూ ఈరోజు అనంతగిరి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద బిజెపి పార్టీ వైసిపి పార్టీ ద్వందవైఖరి. తిప్పి కొట్టాలని జాతీయ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కరణకు. వ్యతిరేకిస్తూ అరకు వెళ్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం ద్వారా జాతీయ పరిశ్రమలను బ్యాంకులను తక్షణమే ప్రైవేట్ కరణ చేయిమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేయడమైనది దేశ రక్షణ దేశ సంపద ప్రజల రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దినరి లక్ష్మణరావు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నందుల వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంప్రంగి వెంకట్ బాబు. నాయకులు కిల్లో జగన్నాధం జన్ని భవాని కిల్లో సావిత్రి కిల్లో కుమారి సోమల రాములమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర సుందరీకరణ పనులలో అల సత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పీలాగనగర్ జంక్షన్ నుండి ఎయిర్ పోర్టు జంక్షన్ వరకు నగర సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారి మార్జిన్, సెంటర్ మీడియంలలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఎయిర్ పోర్టు నుండి వచ్చే అతిథులకు ప్రధాన మార్గం ఇదే కావున, ఈ మార్గం ఎంతో సుందరంగా కనిపించాలని, సుందరీకరణ పనులు ఈ మార్గంలో సరిగా నిర్వహించడం లేదని సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులు 10 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరి కొద్ది రోజులలో జి-20 సదస్సు జరుగబోతున్న దృష్ట్యా దేశ, విదేశాల నుండి వచ్చే అతిథులకు ఆహ్లాదం కల్పించే బాధ్యత మనదేనని అందుకు తగ్గట్టుగా సుందరీకరణ, పారిశుధ్యం, విద్యుత్ దీపాలంకరణ, పెయింటింగ్, ఇతర ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జోనల్ కమిషనర్ సింహాచలం, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు (ప్రసాద్ బాబు, సంతోషి, ఎఎంఓహెచ్ డాక్టర్ కిరణ్, సహాయక ఇంజనీర్(ఎలక్రికల్) నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నగర మహిళా మణులకు నగర ప్రథమ పౌరులు గొలగాని హరి వెంకట కుమారి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నగరం మేయర్ మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని, ఈ వేడుకలను ప్రతి ఏటా మార్చి 8వ తేదీన జరుపుకుంటామని పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఆర్థిక క్రమశిక్షణ దిశగా భారత్ : ప్రధానమంత్రి

ఆయన అన్నారు.

అన్ని వర్గాల కు ఆర్థిక సేవల అందజేత కు సంబంధించిన ప్రభుత్వ విధానాలు కోట్ల కొద్ది ప్రజల ను లాంఛనప్రాయ ఆర్థిక వ్యవస్థ లో భాగం గా చేసివేశాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. బ్యాంకు పూచీకత్తు అక్కర లేకుండానే 20 లక్షల కోట్ల రూపాయల కు పైచిలుకు 'ముద్ర' రుణాల ను ఇవ్వడం ద్వారా కోట్ల కొద్దీ యువతీ యువకులు వారి కలల ను నెరవేర్చుకోవడం లో వారికి ప్రభుత్వం సాయపడింది. మొట్టమొదటిసారి గా 40 లక్షల కు పైగా ఏధి వ్యాపారస్తులు మరియు చిన్న దుకాణదారులు 'ఏఎమ్ స్వనిధి యోజన' ద్వారా బ్యాంకుల నుండి ఆర్థిక సహాయాన్ని అందుకొన్నారు అని ఆయన వివరించారు. పరపతి సౌకర్యం తాలూకు ఖర్చు కు తగ్గించి, రుణాల ను వేగం గా మంజూరు చేసేందుకు గాను ప్రక్రియలన్నిటి లో మార్పుచేర్పుల ను చేసుకోవాలని, అదే జరిగితే చిన్న నవపారిశ్రామికవేత్తలు త్వరితగతి న పరపతి సౌకర్యాని కి నోచుకొంటారని, ఈ కార్యకలాపాల తో సంబంధం కలిగివున్న వర్గాల కు ఆయన పిలుపు ను ఇచ్చారు.

'వోకల్ ఫార్ లోకల్' అంశాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఇది ఇష్టాని కి సంబంధించిన అంశం కాదు, "వోకల్ ఫార్ లోకల్ మరియు స్వయంసమృద్ధి సంబంధి దృష్టికోణం అనేవి దేశ ప్రజల బాధ్యత లు." అని పేర్కొన్నారు. వోకల్ ఫార్ లోకల్ మరియు ఆత్మనిర్భరత లకు దేశం లో ఎక్కడ లేని ఉత్సాహం వ్యక్తం అవుతోంది అని శ్రీ నరేంద్ర మోదీ చెప్పు, దేశీయ ఉత్పత్తి అధికం కావడాన్ని గురించి మరియు ఎగుమతుల లో ఇదివరకు ఎన్నడూ లేనంత వృద్ధి ని గురించి ప్రస్తావించారు. "మన ఎగుమతులు- అది వస్తువులు కావచ్చు, లేదా సేవలు కావచ్చు- అపూర్వ స్థాయి కి చేరుకొన్నాయి. ఈ పరిణామం భారతదేశం లో పెచ్చుపెరుగుతున్న అవకాశాల ను గురించి తెలియ జేస్తోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. స్థానిక చేతి వృత్తుల శ్రమికుల ను మరియు నవపారిశ్రామికవేత్తల ను ప్రోత్సహించే బాధ్యత ను స్వీకరించవలసింది గా సంస్థల ను మరియు పరిశ్రమ, ఇంకా వాణిజ్యం ల మండలు లను తదితర స్టేక్ హోల్డర్స్ ను ప్రధాన మంత్రి కోరారు.

వోకల్ ఫార్ లోకల్ అనేది భారతదేశం లో కుటీర పరిశ్రమ కు చెందిన ఉత్పాదనల ను కొనుగోలు చేయడం ఒక్కటే కాదు, అది అంతకంటే ప్రముఖమైంది అని ప్రధాన మంత్రి మరోసారి స్పష్టత ను ఇచ్చారు. "భారతదేశం లో నిర్మాణ సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం ద్వారా మనం ఏయే రంగాల లో దేశం యొక్క డబ్బు ను మిగల్చ గలుగుతాం అనేది మనం పరిశీలన జరపవలసిన అవసరం ఉన్నది" అని ఆయన అన్నారు. ఇదే సందర్భం లో ఉన్నత విద్య, ఇంకా వంటల కు ఉపయోగించే నూనె.. ఈ అంశాల లో ఎంతో డబ్బు దేశం బయట కు తరలిపోతోంది అని ఆయన ఉదాహరణ గా చెప్పారు.

బడ్జెటు లో మూలధన వ్యయం తాలూకు కేటాయింపు ను 10 లక్షల కోట్ల రూపాయల కు భారీ గా పెంచిన విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించి, పిఎమ్ గతిశక్తి మాస్టర్ ప్లాను తో ప్రాజెక్టు యొక్క ప్రణాళికరచన, ఇంకా దాని అమలు ప్రక్రియల లో ఇదివరకు ఎన్నడూ ఎరుగనంతటి జోరు కానవస్తోంది అన్నారు. దేశం లో వేరు వేరు ప్రాంతాల లో పురోగతి కోసం కృషి చేస్తున్న పైవేటు రంగాని కి సాధ్యమైనంత ఎక్కువ గా సమర్థన ను అందించవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. "ఈ రోజు న నేను దేశం లోని ప్రైవేటు రంగాని కి ఒక అహ్వానాన్ని ఇవ్వదలచుకొన్నాను. అది ఏమిటి అంటే ప్రభుత్వం వలెనే ప్రైవేటు రంగం లోని శక్తులు వాట పెట్టబడి ని పెంచాలి! అదే జరిగితే దాని నుండి ఫిలానంత ఎక్కువ స్థాయి లాభాన్ని దేశం అందుకొంటుంది." అని ఆయన అన్నారు.

బడ్జెటు అనంతర కాలం లో పన్నుల కు సంబంధించిన ఘటన క్రమాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, మునుపటి కంటే భిన్నం గా పన్నుల భారం భారతదేశం లో చెప్పుకోదగినంత స్థాయి లో తగ్గింది. జిఎస్ టి, అదాయపు పన్నులోను మరియు కార్పొరేట్ పన్ను లోను తగ్గింపు లు చోటు చేసుకోవడమే దీనికి కారణం అన్నారు. ఇది మెరుగైన పన్ను వసూళ్ళ కు దారి తీసిందని ఆయన చెప్పారు. 2013-14 లో పన్నుల రూపేణ అందినటువంటి స్థూల ఆదాయం దాదాపు 11 లక్ష ల కోట్ల రూపాయలు. అయితే ఇది 2023-24 కు 33 లక్షల కోట్ల రూపాయల కు పెరిగేందుకు ఆస్కారం ఉంది. అది 200 శాతం వృద్ధి కింద కు లెక్కకు వస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. 2013-14 నుండి 2020-21 మధ్య కాలం లో దాఖలు అయిన వ్యక్తిగత పన్ను రిటర్నుల ల సంఖ్య 3.5 కోట్ల నుండి 6.5 కోట్ల కు చేరుకొంది. "పన్నుల ను చెల్లించడం ఎటువంటి కర్తవ్యం అంటే అది దేశ నిర్మాణం తో నేరు సంబంధాన్ని కలిగినటువంటిది. పన్నుల ను చెల్లించే వారి సంఖ్య లో పెరుగుదల ప్రభుత్వం పట్ల ప్రజల కు ఉన్నటువంటి నమ్మకాని కి రుజువు. అంతేకాదు, వారు చెల్లించిన పన్నుల తాలూకు సొమ్ము ను ప్రజల హితం కోసం ఖర్చు చేయడం జరుగుతోందని వారు నమ్ముతున్నారు అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

భారతదేశం లోని ప్రతిభావంతులు, భారతదేశం లోని మౌలిక సదుపాయాలు మరియు భారతదేశం లోని నూతన అవిష్కర్తలు దేశ ఆర్థిక వ్యవస్థ ను అగ్రస్థానాని కి తీసుకు పోవడానికి సమర్థులు అని ప్రధాన మంత్రి అన్నారు. " 'ఇండస్ట్రీ 4.0' కాలం లో భారతదేశం అభివృద్ధి పరచినటువంటి ప్లాట్ ఫార్మ్ స్ ప్రపంచాని కి నమూనాలు గా అవుతున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన జిఇఎమ్ (%+వమీ%) ను, డిజిటల్ ట్రాన్సాక్షన్స్ ను ఉదాహరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి 75 వ సంవత్సరం లో 75,000 కోట్ల లావాదేవీ లు డిజిటల్ మాధ్యం ద్వారా జరగడం యుపిఐ ఎంత విస్తారం గా వ్యాపించింద్ సూచిస్తాందని ఆయన అన్నారు. "రూపే మరియు యుపిఐ లు తక్కువ ఖర్చు మరియు అధిక భద్రత తో కూడిన సాంకేతిక మాధ్యమాలు మాత్రమే కాక ప్రపంచం లో మనకు గుర్తింపు ను అవి తీసుకు వచ్చాయి కూడా అని ఆయన అన్నారు. నూతన అవిష్కరణ కు అపారమైనటువంటి అవకాశం ఉంది. యుపిఐ అనేది అన్ని వర్గాల ను ఆర్థిక సేవ ల పరిధి లో చేర్చేందుకు ఒక సాధనం గా అవ్వాలిబి అంతేకాదు యావత్తు ప్రపంచం లో సశక్తీకరణ కు అది ఒక మార్గం అవ్వాలి, దీనికోసం మనం సామూహికం గా పాటుపడవలసివుంది. నేను మన ఆర్థిక సంస్థల కు చేస్తున్న సూచన ఏమిటి అంటే అది మన ఆర్థిక సంస్థ లు వాటి పరిధి ని పెంచుకోవడం కోసం ఫిన్ టెక్ స్ తో గరిష్ట భాగస్వామ్యాన్ని కలిగివుండాలి అనేదే అని ప్రధాన మంత్రి తెలిపారు.

ఒక్కొక్కసారి అతి చిన్నదైనటువంటి చర్య పైతం ఉత్సాహాన్ని పెంచడం లో చాలా పెద్ద తేడా ను తీసుకు రాగలదని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, బిల్లు ను తీసుకోకుండానే వస్తువుల ను కొనే ధోరణి ని గురించిన ఉదాహరణ ను ఇచ్చారు. ఈ కార్యం లో ఎటువంటి హాని లేదు అనే భావన ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఒక బిల్లు యొక్క ప్రతి ని తీసుకొంటే అది దేశ ప్రజల కు మేలు చేసేది అవుతుంది అనేటటువంటి జాగరూకత ను ప్రజల లో పెంచవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "మనం చేయవలసిందల్లా ప్రజల ను మరింత ఎక్కువ జాగరూకులను గా చేయడమే" అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో భారతదేశం యొక్క ఆర్థిక అభివృద్ధి తాలూకు ఫలాలు ప్రతి ఒక్క తరగతి కి మరియు ప్రతి ఒక్క వ్యక్తి కీ అందాలి అని పేర్కొంటూ, ఈ దృష్టికోణం తో పని చేయవలసిందిగా స్టేక్ హోల్డర్స్ అందరికి విజ్ఞప్తి చేశారు. సుశిక్షితులైన వృత్తి నిపుణుల తో కూడిన ఒక పెద్ద సమూహాన్ని తయారు చేయాలి అని కూడా ఆయన నొక్కిచెప్పారు. "ఆ తరహా పురోగామి ఉపాయాల ను మీరంతా విస్తారం గా చర్చించాలి అని నేను కోరుకొంటున్నాను" అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

పంచాంగం

బుధవారం 08-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. పాడ్యమి రా. 07.06
నక్షత్రం : ఉత్తర తె. 04.00
వర్జ్యం : ఉ. 09.58 ల 11.40

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

13 వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వార్డు పరిధిలో శ్రీకృష్ణ పురం గ్రామం లో వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ అధ్యర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా ప్రతి ఇంటికి వెళ్లి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి విద్యావంతుడు సీతంరాజు సుధాకర్ ని గెలిపించవలసిందిగా కోరారు .

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారిక భాస్కరరావు, రాము, పిల్లి వీర్రాజు, కాకర గోవింద్, పాండ్రంకి శ్రీను,గోవింద్, భాగ్యరాజ్, వైయస్సార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల వికాస ఫౌండేషన్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా బాల వికాస ఫౌండేషన్. స్వచ్ఛంద సంస్థ రూపొందించిన సురక్షిత. బాల్యం.బాలిక హక్కు అనే నినాదం తో రూపొందించిన పోస్టర్ ను ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు మంగళ వారం one టౌన్ బీచ్ రోడ్ బుక్కా వారి ఏధి స్కూల్ లో ఆవిష్కరించారు మాట్లాడుతూ .మహిళా హక్కులు .సమాజం లో మహిళకు ఇస్తున్న మద్దతును ప్రభుత్వ చర్యలు వివరించారు.హక్కుల పై.మహిళలు అవగాహన కల్పించేందుకు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు మహిళల రక్షణ సామాజిక బాధ్యత గా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో శ్రీమతి రమణి కుమారి..లక్ష్మిశ్రీదేవి .దీప్తి తదితరులు పాల్గొన్నారు.

టీడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావును గెలిపించండి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఆరిలోవ , దుర్గ నగర్ , రాజీవ్ నగర్ , న్యూ అంబెద్కర్ నగర్ లో ఉన్న పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. వేపాడ చిరంజీవి రావు కి ఓట్ వేసి అధ్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒమ్మి అప్పలరాజు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి డాక్టర్. వేపాడ చిరంజీవి రావు ని మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమం లో విశాఖ పార్లమెంటరీ ఆర్గనైగింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం , జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి ఏడువాక సన్యాసి రావు , దువ్వి తాత రావు ,రామకృష్ణ , బసవ దేవుళు ,నక్కా అని లత , నమ్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 07-03-2023

తేళ్ల గురించి సంపూర్ణ వివరణ - చికిత్సలు

తేళ్లు కీటకముల జాతికి చెందినవి . అన్ని రకముల కీటకాలకు ముఖము నందు ఉండును. తేళ్లకు మాత్రం తోకచివర ఉండు కొండి యందు విషం ఉండును. శుశ్రుతుడు తేళ్ళలో మరొక రెండు రకాల జాతుల గురించి కూడా వివరించాడు. అందులో మొదటిది పత్ర తేలు రెండోవది మంద్రగబ్బ . మంద్రగబ్బ తేలు కంటే రెట్టింపు పరిమాణంలో ఉండును. అయితే తేలు తోక చివర కొండితో కాటువేయును కాని మంద్రగబ్బ నోటితో కరుచుట వలన విషాన్ని వదులును.

తేళ్ళలో పుట్టిన ప్రదేశం మరియు విషం యొక్క తీవ్రతని బట్టి మన ప్రాచీన వైద్యులు మూడు రకాలుగా విభజించారు . అవి

1 - మంద విషము కలిగినవి.
2 - మధ్యవిషము కలిగినవి.
3 - తీవ్రవిషము కలిగినవి.

మంద విషం కలిగిన తేళ్ల లక్షణాలు -

ఈ జాతిలో 12 రకాలు కలవు. ఇవి ఎక్కువుగా అవులు , గేదెలు మొదలగువాని మలములు బాగా కుళ్లిపోయిన వాని యందు పుట్టును . ఇవి కుట్టినచో బాధ , వణుకు , శరీరం మొద్దుబారుట , కుట్టిన ప్రదేశములో రక్తస్రావం కలుగును. కుట్టిన ప్రదేశము నుండి విషము పైకి ఎక్కును . మంట , వాపు , జ్వరం కలుగును. చమట పట్టును . వీటి పొట్ట కింద భాగములో పసుపు , నలుపు , నీలం , పొగ రంగు , గోమూత్రపు రంగు , ఆకుపచ్చ రంగు , తెలుపు రంగు కలిగి ఉండును. పొట్ట కింద మెరియుట , రోమములు కలిగి ఉండును. వీని తోక యందు కణుపులు ఎక్కువుగా ఉండును. మూడు కణుపుల కంటే ఎక్కువ కణుపులు కలిగి ఉండును.

మధ్య విషం కలిగిన తేళ్ల లక్షణములు -

ఈ జాతిలో 3 రకాల తేళ్లు కలవు. ఇవి ఎక్కువుగా , వాములు , కర్రల గుట్టలు యందు ఉండును. విషము కలిగిన ఆయుధములు చే కొట్టబడటం వలన గాని లేక విషజంతువుల చే కరవబడటం వలన గాని చనిపోయిన జంతువుల శరీరముల నుంచి ఇవి పుట్టును . ఇవి కుట్టినచో నాలిక వాయుట , భోజనము చేయలేకపోవుట , మూర్ఛ కలుగును. కుట్టిన ప్రదేశము నుండి విషము పైకి ఎక్కును. వీటి పొట్ట కింద భాగము నందు పసుపు , నలుపు , ఎరుపు రంగు కలిగి ఉండును. వీని తోక యందు మూడు కణుపులు ఉండును.

తీవ్ర విషము కలిగిన తేళ్ల లక్షణములు -

ఈ జాతిలో 15 రకాలు ఉండును. ఇవి ఎక్కువుగా చనిపోయిన పాములు మొదలగు విష జంతువుల శరీరములు బాగా కుళ్లిపోయిన తరువాత ఆ శరీర భాగాల నుంచి పుట్టును .

ఈ తేళ్లు కుట్టిన వెంటనే సర్వవిషము వలనే వేగముగా పైకి ఎక్కును . శరీరము నందు బొబ్బలు , జ్వరం కలుగును. అతి నీరసము వచ్చును. ఇంద్రియాల నుండి నల్లని నెత్తురు స్రవించి ప్రాణములు పోవచ్చును.వీటి పొట్ట కింద ఎరుపు , తెలుపు , పొగ రంగు , నీలము , గులాబీ మొదలగు రంగురంగులు కలిగి ఉండును. దీని తోక యందు ఒక కణుపు గాని , రెండు కణుపులు గాని , లేక అసలు కణుపుల లేకుండా గాని ఉండును.

పైన చెప్పినవాటితో పాటు శుశ్రుతుడు వివరించిన రెండు రకాల తేళ్ల గురించి కూడా వివరిస్తాను.

పత్ర వృశ్చిక లక్షణాలు -

ఇది ఆకువలనే పలచని ఆకారం కలిగి ఉండును. ఇది కుట్టినచో ఆ ప్రదేశము నందు ఎర్రబడి , బొబ్బలు పాక్కి , నిప్పుతో కాల్చినట్లుగా బాధ పెట్టును.

మండ్రగబ్బ లక్షణములు -

ఇది చూడటానికి తేలు వలే ఉండును కాని పరిమాణంలో పెద్దదిగా ఉండును. ఇవి నలుపు , ఎరుపు రంగులు కలిగి ఉండును. వీటికి విషము నోటి యందు ఉండును. ఇవి కరిచినచో రోగి రోమములు నిక్కబొడుచుకొని ఉండును. శరీరం చల్లబడును చమటలు కారును . పురుషాంగం స్తంభించును. కరిచిన గాయం నుండి నల్లగా రక్తం కారును.

తేలు యొక్క విషం వ్యాపించు విధం -

తేలు కుట్టిన వెంటనే సూదితో గుచ్చినట్లు ఉండి కొండి యందలి రంధ్రము ద్వారా విషము శరీరంలోనికి ప్రవేశించి ఆ ప్రాంతము అంతా నిప్పుతో కాల్చినట్లు మంట కలుగును. కాళ్ళు , చేతుల యందు కుట్టినచో విషము గజ్జలు , చంకల వరకు వ్యాపించి కొంతసేపు ఉండి మరలా కాటు ప్రదేశమును చేరును . అచ్చట 24 గంటల కాలము పోటు , నొప్పి , పగలగొట్టుచున్నట్లు బాధ కలుగును. దీని విషము పూర్తిగా రక్తములోకి ప్రవేశించక పోయినప్పటికీ తేలు విషము నందు అమ్ల ,తీక్ష , ఉష్ణ గుణములు ఉండుటచేత చర్మము కిందనే ఉండి మంట, పోటు కలిగించును.

తేలు కుట్టినప్పుడు చేయవలసిన చికిత్సలు -

ఎటువంటి తేలు కుట్టినను , మంద్రగబ్బ కరిచినను కుట్టిన ప్రదేశము నందు తడిపి జీలకర్ర , సైన్ధవ లవణం కలిపి నూరి నేతిలో వేయించి దానిని ఒక గుడ్డలో పోసి కుట్టిన ప్రదేశము నందు కాపడం పెట్టి ఆ గుడ్డతోనే కట్టు కట్టవలెను . ఆ తరువాత పసుపు , నీరుల్లిపాయ కలిపి ఆ ప్రదేశము నందు నెమ్మదిగా రుద్దవలెను . ఆ తరువాత తులసి , వెన్న , గోమూత్రము కలిపి నూరి కుట్టినచోట లేపనం చేయవలెను .

కప్పు వేడినీటిలో చెంచాడు ఉప్పు కలిపి తాగితే బాధ త్వరగా తగ్గును.

గచ్చకాయ పగలగొట్టి దానిలోని పప్పును రెండు నీటిచుక్కలు వేసి అరగదీసి ఆ గంధాన్ని కుట్టినచోట రాసి నిప్పు వేడి చూపిస్తే విషాన్ని లాగివేస్తుంది. ఇదేవిధంగా కుంకుడుకాయ పై గుజ్జు గంధాన్ని వ్రాసి సెగ చూపించినా బాధ పోవును .

ఎమ్మెల్సీ ఎన్నికలపై పీడీఎఫ్ బహిరంగ లేఖ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాబోయే శాసన మండలి ఎన్నికలలో వైసిపి బరితెగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, వాలంటీర్ల వ్యవస్థను, తమ అభ్యర్థి గెలుపుకై వాడుకుంటోంది. అనేక సందర్భాలలో వీటిపై జిల్లా కలక్టరుకి, ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరు మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, సర్వ శిక్ష అధికారులు, ఆనందపురం ఎం ఇ ఓ వంటి అధికారులపై మేం సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినా, ఆ అధికారులపై నేటికీ ఏ చర్యా తీసుకోలేదు. ఆంధ్ర యూనివర్సిటీ విసి వ్యవహారంలో మాకు దొరికిన సాక్ష్యాలు కూడా విచారణ అధికారికి దొరకకపోవడం విడ్డూరం. హోటల్ లోని సిసి కెమేరాల ఫుటేజ్ లను వెంటనే తీసుకోవాలని, మేం సూచించినా ఆ పనిచేయకపోవడం, కావాలనే సాక్ష్యాలను తారుమారు చేయడం తప్పు చేసిన వారిని కాపాడడానికే. విచారణల పేరున కాలయాపన జరుగడం, ఆ విచారణ కూడా కింది స్థాయి అధికారులతో చేయించడం, విచారణను నామ మాత్రం చేయడంతో అధికార పార్టీ తన పని తాను చేసుకుపోతోంది. ఈ లోగా ఎన్నికలు కూడా పూర్తయి పోయే అవకాశం ఉంది.

ప్రభుత్వం జిల్లాలు చెల్లించే వాలంటీర్ల వ్యవస్థను తన పార్టీ జేబు సంస్థగా మార్చేసింది. దొంగ ఓట్లు చేర్పించడం, నామినేషన్ కు ప్రజలను తరలించడం, పట్టభద్రులతో సమావేశాలు నిర్వహించడం వంటి పనులన్నింటికీ వీరిని వైసిపి వాడుకుంటోంది. ఇలా చేయడం అనుమతించరాదని మేం ఎన్నికల కమిషన్ కు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలక్టరు గారికి ఈ నెల 2 న ఆదేశాలిచ్చారు. అయినా ఇవేవీ ఆగడంలేదు. తాజాగా 5 వ తేదీన 3 గంటలకు 16 వ వార్డులో ఒక సమావేశం నిర్వహిస్తున్నట్టు మా దృష్టికి వచ్చి, ఆ సమావేశం జరగకుండా చూడాలని ఉదయాన్నే కలక్టరు గారికి తెలిపినా ఫలితం లేదు.

నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే తమ ఓటమి భయమని తెలిసే వైసిపి ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతోంది. ఒక పక్క రాష్ట్రాన్ని, ఈ ప్రాంతాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు, నిజంగా తాము చేసిన అభివృద్ధిపై వారికి నమ్మకముంటే తాము చేసింది, ఏం చేస్తామో చెప్పుకుని, ప్రజలను ఓట్లు అడగాలి తప్ప ఇలా అధికార యంత్రాంగాన్ని చట్ట విరుద్ధంగా తమకు అనుకూలంగా వాడుకోవడం, డబ్బును యాదేచ్ఛగా వెదజల్లడం వారి హీన స్థితిని నిదర్శనం. నిజంగా వారికి గెలుపు మీద నమ్మకముంటే, వీటన్నింటినీ వదిలి, మా లాగా నిజాయతీగా ఎన్నికల బరిలోనికి రావాలి.

ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలని, సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని, మేం ఈ రోజు మరలా ఎన్నికల కమిషన్ కు లేఖ రాశాం. ఈ అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే, అధికారుల అండదండలతోనే వైసిపి నాయకులు ఇలా బరితెగించి వ్యవహరిస్తున్నారని ప్రజలు భావించవలసి ఉంటుందని కూడా వారికి తెలిపాం. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, సర్వ శిక్ష అధికారులు, ఆనందపురం ఎం ఇ ఓ లను ఎన్నికలయ్యే వరకు విధుల నుండి దూరం పెట్టాలని కోరాం. అలా చేయకపోతే, పై అధికారుల అండదండలతోనే అధికార పార్టీ ఇలాంటి దుర్గాతాలకు పాల్పడుతోందని ప్రజలు భావించే అవకాశం ఉం టుందని తెలిపాం.

స్వేచ్ఛాయుత, న్యాయ బద్ధ, చట్టబద్ధ ఎన్నికలు కేవ లం మాటలకే కాక, చేతలలో మా పేలా చర్యలు చేపట్టాలని కోరాం.

విజ్ఞులైన ఉత్తరాంధ్ర పట్టభద్రులు వీటన్నింటినీ గమనించాలని, ఇలాంటి వారికి తగిన గుణపాఠం నేర్పాలని, నిరంతరం ప్రజల సమస్యలే పరమావధిగా భావిస్తూ, నిజాయతీగా, నిబద్ధతతో, నిస్వార్థంగా కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి, 250 పైగా ప్రజాసంఘాలు బలపరుస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

పెన్షన్ డబ్బు కోతపై స్పందనలో ఫిర్యాదు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కన్నంపేట గ్రామం లో మరొక వారం రోజుల్లో శ్రీ భక్తుంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పింఛన్ కార్యక్రమం లో కోత విధించారు.

వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి నెల వచ్చే పింఛన్ లో భాగంగా ఈ నెల పండగ పేరు చెప్పి వృద్ధులు మరియు వితంతువులు నుండి 1250 రూపాయలు, వికలాంగుల నుండి 1500 రూపాయలు చొప్పున డబ్బులు కట్ చేయటం జరిగిందన్నారు. పింఛన్ డబ్బులు మాకు చెప్పకుండా డబ్బులు కట్ చేసారని మా పరిస్థితి ఏంటని దంట్లు ఉమా మహేశ్వర రావు, కేదారయ్య, వజ్రపు చిన్నోడు, పడాల నూకరత్నం, గొల్లవిల్లి రాము, బంటు రాము తదితరులు ప్రశ్నిస్తున్నారు.గ్రామం లో సుమారు 190 వరకు పింఛన్లు ఉన్నాయని వీటి ద్వారా రెండు లక్షలు పైగా డబ్బు వసులు చేసారని ఆరోపించారు. తమకి రావలిసిన పింఛన్ డబ్బు కోత విధించిన వాలంటీర్లు పై చర్యలు తీసుకోవాలని పింఛన్ దారులు సోమవారం స్పందన కార్యక్రమం లో పిర్యాదు చేసి వినతి పత్రం అందజేశారు. అలాగే గ్రామ సచివాలయం సిబ్బంది కీ, సర్పంచ్ కీ వినతి పత్రం అందజేశారు. రావికమతం ఏంపిడిఓ కార్యాలయం లో కూడా వినతి పత్రం అందజేసి గ్రామం లో విచారణ జరపాలని కోరారు.

వైద్య శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆయుష్మాన్ భారత్, బేటి పడావో, లింగ వివక్ష నిర్మూలన, జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ఎస్టిజెర్ ఆసుపత్రి నుండి సైకిల్ ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ ప్రారంభించారు. పాఠశాలల విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యంగా ఉంటారని, షుగరు బిపి మొదలైన వ్యాధులు రాకుండా, ఇంకా ఎక్కువ కాకుండా ఉండేందుకు ఉపకరిస్తాయని, పర్యావరణం పరిరక్షించుకోవాలని, స్త్రీలు ప్రతిరోజూ సైకిల్ తొక్కడం వలన శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలియజేస్తూ నినాదాలు చేస్తూ సైకిల్ ర్యాలీ సాగింది. కార్యక్రమంలో డాక్టర్ ప్రావణ్ కుమార్, డాక్టర్ కిషోర్ కుమార్, రూప్సి రాణి, డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేవాదాయ ధర్మాదాయ శాఖ అనకాపల్లి పట్టణం దేవుని గుమ్మంలో శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవం భాగంగా ఆలయం వద్ద గురుడోత్సవం, వాహన సేవ ఊరేగింపు ఘనంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర భక్తి బృందం సభ్యులు భక్తితో సమర్పించిన గజమాలను స్వామివారికి అలంకరణ చేసి స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు, కడిమిశెట్టి ప్రకాష్ ఇంటి వద్ద చోర సంవాదం కార్యక్రమం జరుగుతుంది, అన్నమాచార్య వాగ్గేయ పరదాయిని బృందం సభ్యులచే సంకీర్తనలు కోలాటాలు, కాగడాలు, చెడతలు, తప్పెడి గుళ్ళు, మంగళ వాయిద్యాలతో భక్తి రామ సంకీర్తనలతో స్వామివారి ఊరేగింపు నేత్రపర్వంగా జరుగుతుంది. పట్టణ పురవీధుల గుండా పైనుంచి ఆలయానికి చేరుకుంటుంది.

ఈ కార్యక్రమంలో. ఆలయ కార్యనిర్వహణాధికారి అదినారాయణ, జి వి రమాబాయి,ఆలయ అర్చకులు పులఖండంగిరిబాబు, పులఖండం విజయబాబు, ప్రసాద్ బాబు,రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో సమ్మిట్ విజయవంతం తో అనకాపల్లి వైకాపా ఆధ్వర్యంలో విజయోత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రింగ్ రోడ్ లో ఉన్న వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇండస్ట్రియల్ సమ్మిట్ విజయవంతం అయిన సందర్భంగా వైకాపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. వైకాపా పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీ గొల్లి సూరిబాబు మాట్లాడుతూ6 లక్షల ఉద్యోగాల కల్పనతో 13 లక్షల కోట్ల పెట్టుబడులు ఒకే వేదిక మీద ఆంధ్ర ప్రదేశ్ కు రావడం ఇదే ప్రప్రదమన్నారు. దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా దేశ విదేశాల నుంచి పారిశ్రామిక దిగ్గజాలు మన రాష్ట్రానికి వచ్చి ఒకే వేదిక రాష్ట్రంలో మేం పెట్టుబడి పెడుతున్నాం అని స్వయంగా ప్రకటించారు. ఇది ఎంతో శుభ పరిణామం అని, దేశంలో సంక్షేమ పథకాలు అమలులో నెంబర్ వన్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో పారిశ్రామికంగా అగ్రగాముగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక అనకాపల్లి నియోజకవర్గానికి 1,20,000 కోట్ల పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెస్ పంట పరిశ్రమలు రావడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. వ్యవసాయ ప్రాంతమైన అనకాపల్లి నియోజకవర్గంలో ఇటువంటి ఫుడ్ ప్రాసెస్ పరిశ్రమలు రావడం వలన రైతులకు మేలు చేకూరడంతో పాటు అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు . అనకాపల్లి శాసనసభ్యుడు మంత్రి అయిన అమర్నాథ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతం కావడం అనకాపల్లి కే గర్వకారణమన్నారు. రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు రావడంతో విమర్శకులకు సైతం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దార్శనికత అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందపాటి సునీత జాజుల ప్రసన్న లక్ష్మి, వైకాపా నాయకులు కొణతాల మురళీకృష్ణ డాక్టర్ రామ్మూర్తి జాజుల రమేష్, పలక రవి, అళ్ల నాగేశ్వరరావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, తదితర నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అనకాపల్లి శాసనసభ్యుడు మంత్రి అమర్నాథ్కు అభినందనలు తెలియజేశారు.

మేధావులు మౌనం వీడి చిరంజీవికి మద్దతు ప్రకటించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంగళవారం, అనకాపల్లి మండలం సీతానగరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో భోజన విరామ సమయంలో శాసనమండలి అభ్యర్థి చిరంజీవి రావు విజయాన్ని కాంక్షిస్తూ లిఅనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావులి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న పెద్దల సూక్తిని అనుసరించి డాక్టర్ చిరంజీవి గారు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు పాలుపంచుకున్నారని అర్థశాస్త్రంపై అనేక పుస్తకాలు రచించారని ఎకానమీ మెటీరియల్సు ఫ్రీ వెబ్సైట్లో ఉంచి విద్యార్థుల పక్ష పాతి అనే నిరూపించుకున్నారని, కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో తన భార్యతో కలిసి తన స్వగ్రామమైన రావికమతం మండలం బెండపూడి గ్రామంలో 1300 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన మహా మానవతా వాదియనిజగదీష్ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఈ సమాజంలో చాలా ఇబ్బందులను అన్ని వర్గాలు ఎదుర్కొంటున్నాయని దానికి కారణం అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు మంచి వ్యక్తులు వ్యక్తుల మౌనం అన్న నెపోలియన్ మాటలు ఈనాటి జగన్ పాలనలో పరిస్థితులు సరిగ్గా సరిపోతున్నాయని పరిస్థితుల్లో ఈ విపత్కర పరిస్థితులను అధిగమించడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అందుకు విద్యానవంతుడు మేధావి సమస్యలపై అవగాహన ఉన్న చిరంజీవిరావు కు మీ మద్దతు తెలపడం ద్వారా మీ మొబైల్ లో ఉన్న ఓటర్ లకు మీ సహకార0 ద్వారా చిరంజీవ కి మద్దతు ఇచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తో పాటు రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశి, విశ్రాంతి ఉపాధ్యాయుల జిల్లా నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేమన సంఘం తీరుపై నిరసన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి వేమన సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించడం ఖండిస్తున్నాం ఈరోజు ప్రెస్ గ్రూపులలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి వేమన సంక్షేమం సంఘం మద్దతు ప్రకటిస్తున్నట్లు చూసాం ఇది ఏమాత్రం కూడా సమంజసం కాదని వేమన సంక్షేమ సంఘం పెద్దలకు తెలియజేస్తున్నాం విశాఖపట్నం లో రెడ్లు అందరు కూడా వైసీపీలోనే లేరు అన్ని రాజకీయ పార్టీలలో రెడ్లు ఉన్నారు ఇకపై ఇలాంటి చపక బారు ప్రకటనలు చేయొద్దని విశాఖపట్నం వేమన సంక్షేమ సంఘం పెద్దలకు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బైరెడ్డి పోతన్న రెడ్డి, కె గోపాల్ రెడ్డి, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, బుచ్చు రామిరెడ్డి, దుర్గారెడ్డి తదితరులు ఉన్నారు.

మార్వాడీ హోలీ సంబరాల్లో ఆడిపాడిన అలజంగి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): హోలీ పండుగ లో భాగంగా పార్వతీపురం పట్టణ మార్వాడి సోదరులు జరుపుకుంటున్న హోలీ సంబరాల్లో వారితోపాటు స్థానిక శాసనసభ్యులు పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. మార్వాడి సోదరులందరికీ మిఠాయిలు తినిపించి హోలీ శు భాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ సందర్భంగా వివిధ రంగులను పూసుకుంటూ ఎంత ఆనందంగా ఉంటామో జీవితం కూడా అలా రంగుల మయంగా వుండాలని, ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే జోగారావు శు భాకాంక్షలు తెలియజేశారు. మార్వాడి సోదరులంతా ఏకమత్యంగా ఉండాలని మా పార్వతీపురం పట్టణ ప్రజలతో కలిసిమెలిసి కుటుంబ సభ్యుల కలిసిపోయి జీవిస్తున్న సోదరులందరికీ ఎప్పుడు ఇటువంటి అవసరం వచ్చిన సహాయం చేయడానికి ముందు ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాసరావు మార్వాడి సోదరులు ఓం ప్రకాష్ అనిల్ శర్మ పృథ్వీరాజ్ రాంబాబు శర్మ సోనులాల్ సోహన్లాల్ ఉదయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు దాడిలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏనుగు దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందాల్సిన ఆర్థిక సహాయాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారులు మంగళవారం స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు అలజంగి జోగారావు చేతుల మీదుగా అందజేశారు. గత నెల 14వ తేదీన బలిజిపేట మండలం మిత్తి వలస గ్రామానికి చెందిన ఆడపా దేసినాయుడు ఏనుగు దాడిలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు అలజంగి జోగారావు వెనువెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని వాదార్చడం జరిగింది. ప్రభుత్వం తరపున అందించాల్సిన సాయం అతి త్వరలోనే అందే విధంగా చూస్తానని అదే రోజు హామీ ఇవ్వడం జరిగింది. ఆరోజు ఇచ్చిన హామీల భాగంగా నేడు జిల్లా ఆటవీ శాఖ అధికారి జి ఎ పి. ప్రసాన ,ఎఫ్ ఆర్ ఓ త్రినాథరావు ల ఆధ్వర్యంలో శాసనసభ్యులు జోగారావు చేతుల మీదుగా మునుకుడు తండ్రి లక్షం నాయుడుకు రూ. 2.5 లక్షలు చెక్కును మొదటి విడతగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలిన సహాయాన్ని కూడా అతి తొందరలోనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

పరవాడలో 27వేలకు అమ్మవారి లడ్డు ప్రసాదం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన 108 కేజీల లడ్డు వేలం పాటలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు పాల్గొని వేలంపాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో పైల వెంకటరావు దంపతులు 27 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో పచ్చిన నగదును లడ్డు దాతలు అయిన రెడ్డి చిన్న, సత్తిబాబు, సురేష్, వర్రి సాయి ప్రసాద్ లు అమ్మవారికి విరాళంగా ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు ఆయుకట్టుదారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీను, ఉప సర్పంచ్ బండారు రామారావు, పైల అప్పలనాయుడు, పైల పైడినాయుడు, పైలా రాము, రెడ్డి నాగేష్, గొర్లి శ్రీను, రేగారావు తదితరులు పాల్గొన్నారు.

పరదేశిమాంబ అమ్మవారిని దర్శించుకున్న జడ్పిటిసి

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం తానాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ పండగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని జడ్పిటిసి ఏఎన్ రాజు మంగళవారం అమ్మవారిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

పది పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వచ్చే నెల 3వ తేదీ నుండి 18 వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేవిధంగా పూర్తి స్థాయిలో సన్నాహాలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షలు నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం తరువాత తొలిసారిగా ఈ విడాది 64 పదోతరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 10,784 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా వీరిలో రెగ్యులర్ విద్యార్థులు - 5272, విద్యార్థినులు 5442, ప్రైవేట్ విద్యార్థులు 70 మంది ఉన్నారన్నారు. పరీక్షల సమయంలో మాస్ కాపీ జరగకుండా పర్యవేక్షణకు మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సమాచారం అందించేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని డిఆర్ఓ జల్లేపల్లి వెంకట రావును ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్ట్రాంగ్ రూం నుంచి ఆయా కేంద్రాలకు ప్రశ్న పత్రాలను తరలించేందుకు గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు ముగిసిన తరువాత జవాబు పత్రాలను ఏరోజుకి ఆరోజు పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయాలని పోస్టల్ సహాయ సూపరింటెండెంట్ జి.వి.రమణను ఆదేశించారు. ప్రశ్న పత్రాలు కేంద్రాలకు చేర్చేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ ను కోరారు. విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా బస్ సర్వీసులను నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు అదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏ హెచ్ సి పరిధిలోని వైద్య అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి డా, ఎస్.డి.వి.రమణ, డి ఎస్ ఏ సుభాషి, పార్వతీపురం, పాలకొండ ఉప విద్యాశాఖాధికారులు బ్రహ్మజీ, విజయ కుమారి, పోస్టల్ సహాయ సూపరింటెండెంట్ జి.వి.రమణ, ఆర్టీసి డి పి టి ఓ టి.వి.ఎస్. సుధాకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ, ఎమ్ పి హెచ్ ఓ ఎల్.సత్తి బాబు, తదితరులు, పాల్గొన్నారు.

స్త్రీ విముక్తి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మద్యం, మత్తు పదార్థాలు, టీవీ, సెల్ ఫోన్ల వెదజల్లుతున్న విష సంస్కృతిని అరికట్టకుండా మహిళలపై హత్యలు, హత్యాచారాలు ఆగవు. మహిళా సదస్సులో వక్తల ఉద్ఘాటన. మహిళా దినోత్సవం పురస్కరించుకొని బైపాస్ కాలనీ వద్ద ఉన్న రైతు కూలీ సంఘం ఆఫీస్ లో స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.కృష్ణవేణి అధ్యక్షతన సభ జరిగింది. ఎపి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రమీల రాణి మాట్లాడుతూ 1910 లో జర్మనీ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జట్కిన్ కోపెన్ హాగ్ లో జరిగిన సోషలిస్ట్ మహిళల కాన్ఫరెన్స్ లో మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా ప్రతిపాదించారని అన్నారు. ఈనాడు చూసుకుంటే కేవలం ప్రభుత్వ సంస్థల్లో తప్ప సమాన పనికి సమాన వేతనం అనే డిమాండ్ ఎక్కడ అమలు కావడం లేదని మగవాళ్ళ కన్నా ఆడవాళ్లకు కూలి అప్పుడూ తక్కువగానే ఉంటుందని మగవాళ్లకు 500 కూలిస్తుంటే ఆడవాళ్లకు 350 మాత్రమే ఇస్తున్నారని ఇది ఇంతకుముందు కూలిరేట్లుతో చూసుకుంటే మెరుగ్గానే ఉన్నా సమానంగా కూలి ఇచ్చేవరకు మహిళలు పోరాడాలని అన్నారు. మహిళలు పనికి వెళ్లి వచ్చిన తర్వాత ఇంట్లో వంట పని పిల్లల బాధ్యత వంటి అనేక రకాల పనులతో రోజుకి కనీసం సేదతీరడానికి కూడా సమయం లేకుండా పని ఒత్తిడితో సతమతమవుతున్నారని అన్నారు ఈ పరిస్థితుల్లో మార్పు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రజా కళాకారుల సమాఖ్య నాయకులు ఆర్.వానుదేవరావు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న సభ నిజమైన మహిళా సభ అని కొనియాడారు. ఇక్కడ ఉన్న మహిళలందరూ శ్రామిక మహిళలు దోపిడి, పీడనాలకు వ్యతిరేకంగా పితృ స్వామిక పీడనకు వ్యతిరేకంగా పోరాదగలిగే స్త్రీలు అన్నారు. నేను ఎందుకు ఈ మాట అన్నానంటే నేటి సంస్కృతిని అలవాటు పడిన కొందరు స్త్రీలు పురుషులకు సమానంగా సిగరెట్ తాగితేనో లేదా మందు కొడితేనో స్వేచ్ఛ అనే విధంగా ప్రచారం చేస్తున్నారు. దేశంలో రోజుకు స్త్రీలపై 86 అత్యాచారాలు గంటకు 46 హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఎన్ సి ఆర్ బి రిపోర్ట్ తెలిపిందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో మహిళలందరూ నిజమైన స్వేచ్ఛ స్వతంత్రాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. విముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. అమ్మాజి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా మహిళల అక్షరాస్యత శాతం కేవలం 65.4 గా ఉంది అని పాఠశాలల్లో కళాశాలలో చేరుతున్న బాలికల శాతం తగ్గుతూ ఉందని ఈ 2022లో ఒకటి నుంచి తొమ్మిదో తరగతిలో 96%, 9 నుంచి 10వ తరగతి లలో 77%, 11 12 పూర్తిచేసుకుని బయటకు వస్తున్న వారు 50% గా ఉన్నారని స్త్రీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ప్రచారం చేస్తున్న ఈ ప్రభుత్వాలు మహిళలలో రోజురోజుకు పడిపోతున్న అక్షరాస్యత శాతం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. నేటికీ బ్రూణ హత్యలు జరుగుతున్నాయి. అనదం దేనికి నిదర్శనం అని అన్నారు. మద్యపానం నిషేధం పేరుతో మద్యం అమ్మకాన్ని పెంచేలా చర్యలు తీసుకోవడం దేనికి సంకేతం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉపన్యాసాన్ని ముగించారు. ఈ సదస్సుకు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాలకృష్ణ రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వర్మ గారు హాజరయ్యారు. అలాగే మహిళా సంఘం కార్యకర్తలు 200 మంది హాజరైనారు. కళాకారులు పాటలు పాడి సభను ఉత్తేజపరిచారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల సమస్యలు పరిష్కరించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గిరిజనుల సాగు చేస్తున్న పొడు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయడంలో ఉన్న సమస్యలను తొలగించి సత్వరమే వారికి పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు జిల్లా ఆటవీ శాఖ అధికారి ప్రసూనను కోరారు. నియోజకవర్గ పరిధిలో దశాబ్దాల కాలంగా పొడి వ్యవసాయం చేసుకుంటున్న అర్హులైన గిరిజనులు ఎంతోమంది ఉన్నారని తెలియజేశారు. ముఖ్యంగా పార్వతీపురం మండలంలో ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు దశాబ్దాల కాలంగా జీడి పంట మామిడి పంటలను పొడు వ్యవసాయం కింద సాగు చేస్తున్నారని వారికి అర్హంకులు తొలగించి ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేసే విధంగా త్వరితికతను చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఘనంగా శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండగ

పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ పరవాడ గ్రామ ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి దంపతులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు సౌకర్యార్థం ఉత్సవ కమిటీ ఆలయ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఉచిత ప్రసాదాలు, మంచినీళ్లు , మజ్జిగ భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చినఅక్కు నాయుడు, మండల కార్యదర్శి పైలబుజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పైల సన్యాసినాయుడు, పైల కృష్ణ, వర్రి చంద్రశేఖర్, గణపర్తి ఈశ్వరరావు, పాతల గోపి , చుక్క వెంకట్రావు, పైల సర్పంగరావు, పైల ప్రసాద్ , రెడ్డి చిన్న తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూకేలో విభాగాల పనితీరుపై అధ్యయనం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్టియుకె ప్రాంగణంలో విజయ నగరంలోని జెఎన్టియు గురజాడ విజయనగరం (జెఎన్టియుజివి) ఉపకులపతిగా నియమితులైన ప్రొ.కె. వెంకట సుబ్బయ్య తొలిసారి జెఎన్టియుకె యూనివర్శిటీలోని డైరెక్టరేట్ లను, విభాగాలను సందర్శించారు.

ఈ సందర్భంగా జెఎన్టియుజివి ఉపకులపతి ప్రొ.కె.వెంకట సుబ్బయ్య జెఎన్టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజుని, యూనివర్శిటీ అధికారులతో విసి కాన్ఫరెన్స్ హాలు నందు విశ్వవిద్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.

ఈ నేపథ్యంలో జెఎన్టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయం క్యాంపస్ కళాశాలగా ఉంటూ యూనివర్శిటీగా మారిన జెఎన్టియుజివి విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డైరెక్టరేట్ల వారీ చేపట్టే కార్యక్రమాలు, పరీక్షల విభాగం కార్యకలాపాలు, అనుబంధ గుర్తింపు ప్రక్రియ, పరిశోధనాభివృద్ధి, ప్రయోగశాలలు, విభాగాలకు సంబంధించి వివరాలను జెఎన్టియుజివి ఉపకులపతి ప్రొ.కె. వెంకటసుబ్బయ్యకు యూనివర్శిటీ అధికారులు వివరించారు.

జెఎన్టియుజివి ఉపకులపతి ప్రొ.కె.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని సాంకేతిక యూనివర్శిటీలలో ముందంజలో ఉన్న జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయం సహకారంతో జెఎన్టియుజివి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు.

అనంతరం ప్రొ.కె.వెంకట సుబ్బయ్య విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్లను, పరీక్షల విభాగాన్ని, యుసిఇకె విభాగాలను, ప్రయోగశాలలను సందర్శించి వాటి కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్లు, జెఎన్టియుజివి రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ క్షేత్రంలో మహాలక్ష్మి జయంతి

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 8వ తేదీ బుధవారం నాడు మహాలక్ష్మి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .పాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు ఉదయం 9 గంటలకు అదిలక్ష్మి అమ్మవారికి అభిషేకము ,సాయంత్రం ఐదు గంటలకు సామూహిక కుంకుమార్చన ఉంటుందని పేర్కొన్నారు .ఈ అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

బాలిక వసతి గృహం నిర్మాణంలో అవకతవకలు?

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి బాలికల వసతి గృహం నిర్మాణంలో నాసిరకం మట్టి మురుగ కాలువ పక్కన మురికి నీటిలో పనులు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు చేరిపోయిన ప్రదేశంలో కాంక్రీట్ కలిపి నీటిలో వేస్తున్నారని కాంక్రీటు బిగిసిపోయి చదునుగా ఉంటుందని రేపు పొద్దున్న ఆ భవనం కూలిపోయే ప్రమాదం ఉందని కాంట్రాక్టర్ల మాటలు వారిచ్చే కానులకు ఆశపడి పనులు జరుగుతున్నాయని వాపోయారు. నాసిరకం మట్టి వలన ఒకేసారి ప్రమాదం జరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు కానులు మరిగి ఇష్టగోలుగా ఆర్డర్లు ఇస్తున్నారని అలాంటి పనులు చేయడం వల్ల భవిష్యత్తులో ఎంతో ప్రమాదం ఉందని: దాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు సక్రమంగా పనులు నిర్వహించాలని ప్రజలు అడుగుతున్నారు. బావి భవిష్యత్తుకు ఉపయోగపడే బాలికల జీవితాలతో ఆడుకోవద్దని స్థానిక విలేకరులు కాంట్రాక్టులను అడిగారు అన్ని పర్మిషన్స్ మాకు ఉన్నాయని అధికారులు ఎప్పటికప్పుడు ఇన్స్పెక్షన్ చేస్తున్నారని వారు చెప్పారు. దీనికి అధికారులు సరైన సమాధానం ఇవ్వాలని పిరంతా కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట ఎస్. సీ బాలుర వసతి గృహం లో ఈరోజు గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కోట నీలవేణి తమ సొంత నిధులు తో 10తరగతి చదువుతున్న విద్యార్థుల కు స్టడీ మెటీరియల్, అల్ ఇన్ వన్ మెడల్ పేపర్స్ పంపిణి చేశారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు లో మంచి ఉత్తిర్ణత పొంది ఉపాధ్యాయులు కు, చదువుతున్న పాఠశాల కు హాస్టల్ కీ మంచి పేరు తేవాలన్నారు. హాస్టల్ విద్యార్థులు స్టడీ మెటీరియల్ అందజేసిన మాజీ సర్పంచ్ నీలవేణి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోట గోవింద్, వార్డెన్ సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగ సంఘాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతిపురం శాసన సభ్యులు అలజంగి జోగారావును మంగళవారం పార్వతిపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షులు పివి రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే జోగారావును కలిసి అభినందనలు తెలియజేశారు. తనను నమ్మి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా నని ఒకవైపు పార్టీ బలోపేతానికి మరోవైపు ఉద్యోగుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని పివి రమణ ఈ సం దర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యేగా మీ ఆదేశాలను గౌర విస్తూ ముందుకు సాగుతామని తెలియజేశారు. తనపై నమ్మ కం ఉంచి వైఎస్ఆర్టీసీ అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసి దుస్సాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి నాయకులు టిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు పార్వతీపురంలో విద్యామంత్రి పర్యటన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రేపు తేదీ.08. బుదవారం మధ్యాహ్నం 3 గంటలకు పార్వతిపురం పురపాలక సంఘం 4వ వార్డులో గల సౌందర్య నారాయణ మూర్తి కాలనీ ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో గల 9 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 90 మంది పిఏసి లు, కన్వీనర్లు, నాయకులతో కలిసి నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తో పాటు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారు పాల్గొన బోయే సమావేశంను విజయవంతం చేయాలని మంగళవారం నాడు గూడ్స్ షేడ్ రోడ్ లో గల పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. తప్పకుండా ప్రతీ ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని మన సీఎం వైఎస్ జగన్ ప్రతిపాదించిన ఎమ్మెల్సి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు సంబంధించి మన అందరినీ దిశా నిర్దేశనం చేయనున్న మంత్రి సమావేశంను అత్యంత విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పురపాలక సంఘం, మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ బలిజిపేట మండలం, అరసాడ గ్రామ పెద్దలు గుల్ల రామినాయుడు ,పాపి నాయుడు కురిటి మోహన్ రావు పి.చాకరాపల్లి సర్పంచ్ ఇతర గ్రామ నాయకుల గార్లతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్లకు నిర్వహించిన అవగాహన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది

నినదించిన మహిళా లోకం... మారుమోగిన సమైక్యతా రాగం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరంలో 50 వేల మందితో నిర్వహించిన మానవ హారం సమైక్య స్ఫూర్తిని చాటి చెప్పింది. సాంఘిక దురాచారాలను రూపు మాపుదాం.. రేపటి తరాన్ని కాపాడుదాం.., బాల్య వివాహాలు వద్దు.. బంగారు భవిష్యత్తే ముద్దు.., బాలికా రక్షణే.. భారత రక్షణ అనే పలు రకాల నినా దాలతో నగరమంతా మారుమోగి పోయింది. వివిధ పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు, సమాఖ్య సంఘాల సభ్యులు, సచివాలయాల మహిళా ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు నగరమంతా మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, ఎస్పీ దీపికా ఎం. పాటిల్ ఓపెన్ టాప్ వాహనంపై ర్యాలీగా సాగి గౌరవ వందనం స్వీకరించారు. వారితో పాటు జేసీ కె. మయూర్ అశోక్ భాగస్వామ్యమయ్యారు.

మానవహారం, ర్యాలీ కలెక్టరేట్ సమీపంలోని పూలే కూడలి నుంచి ఎస్పీ కార్యాలయం, ఆర్ %ఉ% బి జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్సు, బాలాజి జంక్షన్, ధర్మపురి జంక్షన్, పోర్ట్ స్కూల్ జంక్షన్, దాసన్నపేట రైతు బజారు, అయ్య కోనేరు, కోట జంక్షన్, సింహాచలం మేడ మీదుగా ఆనంద గజపతి ఆడిటోరియం వరకు పెద్ద ఎత్తున సాగింది. దిశ పోలీసు సిబ్బంది, డీఆర్టీఏ, ఐసీడీఎస్, మెప్మా, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ర్యాలీ అనంతరం ఆడిటోరియం ప్రాంగణంలో తెలుగుతల్లి విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆడ పిల్లలకు బంగారు భవిష్యత్తును ప్రసాదిద్దాం

ర్యాలీ అనంతరం మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి సాంఘిక దురాచారాలను పారద్రోలుదాము.. సరికొత్త సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఆడ పిల్లలను బాగా చదువుకోనివ్వటం ద్వారా బంగారు భవిష్యత్తును ప్రసాదించాలని విజ్ఞప్తి చేశారు. వివాహానికి తొందర లేదని.. వారిని బాగా చదువుకోనివ్వాలని హితవు పలికారు. టీనేజ్ ప్రెగ్నెన్సీని పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. 50 వేల మందితో 10 కి.మీ. మేర సాగిన మానవహారం.. ఐక్యతకు నిదర్శనమని ఉద్ఘాటించారు. మానవహారం, ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీ సాఫీగా సాగేందుకు పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నగరంలో పోలీస్ దాడులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పి.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మార్చి 06 న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసి 2560/- రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 287 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 59 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలో పలు ప్రాంతాలలో ఫిర్యాదుల కొరకు సెబ్ టోల్ ఫ్రీ 14500 నంబరును తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 116 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 25 కేసులు నమోదు చేయబడ్డాయి.ఆటో వైలెషన్ కేసులు 124 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1708 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 199 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బండో బస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా జమ్మాన ప్రచారం

,ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికల ప్రచార కార్యక్రమము లో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో ప్రపంచములో ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ సమావేశములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక విధానము పై కల్పిస్తున్నటువంటి రాయితీలు గానీ ఉన్నటువంటి అవకాశాలు గానీ ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసి ఆంధ్రప్రదేశ్ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటుగా 340 క్రొత్త పారిశ్రామిక ఒప్పందాలు, రాబోయే రోజులలో 6 లక్షల క్రొత్త ఉద్యోగాల కల్పన 13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం దీనివలన ప్రత్యక్షంగా, పరోక్షంగా రాబోతున్నటు వంటి ఉద్యోగాల కల్పన గురుంచి ప్రభుత్వము అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం నోట్ 1 గా సీతంరాజు సుధాకర్ పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంకర్ రావు బార్లి గ్రామ (ఎంపీటీసీ) శంకర్ రావు ,ఆరాసాడా ఎం ప టి సీ గుల్ల ప్రభావతి,రాజు (ఎంపీటీసీ). కొల్లు గౌరీ జగదీష్ (మాజీ సర్పంచ్లు), పదాయ వలస సత్యనారాయణ (మాజీ ఎంపీటీసీ). ఉరిటి అప్పల నాయుడు ,శ్రీనివాసరావు ప్రసాదరావు ,ఇతర గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పురాణకాల పర్వం హోలీ

ఉత్తరభారతంలో హోలీని రెండు రోజుల పండగగా చేసుకుంటారు. మొదటి రోజును హోలికా దహన్ లేదా చోటీ హోలీ అని రెండో రోజును రంగ్ వాలీ హోలీ. ధులేటి , ధుళంది , ధూళి వందన్ వంటి పేర్లతో పిలుస్తారు. వీరు రెండో రోజుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. దీనిని వివేదాలను మరిచి స్నేహం పెంపొందించుకునే సమయంగా కూడా భావిస్తారు. ఈ రోజు రంగులు చల్లుకోవడంలో తెలిసినవారు , కొత్తవారు అనే భేదం లేకుండా అందరినీ వర్ణ ప్లావితం చేయడం జరుగుతుంది.

హోలీ లేదా రంగుల పండుగగా మనం జరుపుకునే పండగ అసలు పేరు లిహోళికా పూర్ణిమ. ఇది రెండు రోజుల పండగ అయినందున కొన్ని ప్రాంతాల్లో మొదటి రోజు కొన్ని ప్రాంతాల్లో రెండో రోజు చేస్తారు. ఇది ఊనాడు రంగులు చల్లుకునే ఉత్సవంగానే మారిపోయింది గాని ఈ రోజున ఆచరించాల్సిన వేరే విధి విధానాలూ ఉన్నాయి , లిఉదయాన్నే కట్టెలు , పిడకలు రాశిగా పోసి నిప్పును రాజేసి దానిపైకి హోలికా అనే శక్తిని అవహింపజేసి 'ఢ్ర హోలికాయైనమః' అని పూజించి మూడు సార్లు అగ్నికి ప్రదక్షిణం చేస్తూ 'వందితాసి సురేంద్రేణ బ్రాహ్మణాశంకరేణచ , అతస్త్వాం పాహినో దేవి భూతే భూతి ప్రదా భవ'లి అనే శ్లోకం చదవాలని పెద్దలు చెబుతారు. ఆ తర్వాతే రంగులను చల్లడం , రంగునీటితో ఉత్సవం జరుపుకోవడం చేయాలని శాస్త్ర వచనం.

హోలీ పండగకు సంబంధించి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి.

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని నిప్పుల్లో పడేసి కాల్చాలను కోవడం అందుకు ప్రహ్లాదుని అత్త హోలికి పూనుకోవడం ప్రహ్లా దునితో బాటు అగ్నిలో దూకడం కథ అందరికీ తెలసిందే. అయితే ఆమె కూడా పునీతురాలైంది కనుక హోలీ రోజు ఉద యాన్నే అగ్నిని రగిల్చి ఆమెను ఆవాహన చేయడం, హోలి కాయైనమః అని స్మరించి ఆచారం వచ్చిందని అంటారు. మరో పక్క హోలిక మరణించిన తిథి ఇదే అయినందున ఈ రోజు హోలీ పండగ చేసుకుంటారని అంటారు. ఈ మంటనే చెడుపై మంచి విజయంగా కొందరు అభివర్ణిస్తారు. హోలిక చెడుకు సంకేతమని అగ్నిజ్వాగ్ని అని వారి భావన.

ఉత్తర భారతలో కృష్ణుడు పెరిగిన ప్రదేశంగా భావించే ప్రజభూమిలో మరో కథ ప్రచారంలో ఉంది. కృష్ణుడు నల్లగా ఉండడం , రాధ ఇతరులు తెల్లగా ఉండడం చూసి వారిని ఈ ఒక్క రోజు రంగులుల పూసుకుని నల్లగా మారాలని కోరడని భావిస్తారు.

ఈ రంగులు , రంగు నీరు చల్లుకోవడంతో బాటు నృత్యగానాదులతో ఊరేగింపులు నిర్వహించడం , దీనిలో పానీయాలు అందించడం కూడా జరుగుతూంటుంది. కొన్ని ప్రాంతాల్లో భంగు కలిపిన పానీయాలు తాగి మైమరచిపోతుంటారు. హిందువుల ప్రాచీన పండగ అయిన హోలీని దక్షిణాసియాలోని చాలా ప్రాంతాల్లో హిందుయేతరులు సరదా పండగగా కూడా చేసుకుంటూంటారు.

ముఖ్యంగా భారత్ , నేపాల్ , ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాల్లో హిందువులు ఉన్న తావుల్లో జరుపుకోవడం జరుగుతోంది. ఇటీవలి కాలంలో ఈ పండగను యూరప్ , అమెరికాల్లో సైతం నిర్వహిస్తున్నారు. అక్కడ ఈ పండగను వసంత రుతువులో వచ్చే రంగుల పండగగా అక్కడి భారతీయులు భావిస్తారు. అంతేకాక ఈ రోజు ఇతర దేశాల వారి పండగలు ఉండడంతో ఇది వాటితో కలిసి అంతర్జాతీయ పండగగా పేరు పొందింది.

దగ్గు, జలుబుపై వైద్య సంఘం సూచనలు

దేశవ్యాప్తంగా పెరుగుతున్న జ్వరం, దగ్గు కేసులకు సంబంధించి భారత వైద్య సంఘం (ఐఎంఏ) కీలక సూచనలు చేసింది. దేశవ్యాప్తంగా హఠాత్తుగా వాంతులు, ఒళ్లు నొప్పులు, అతిసారం, గొంతు నొప్పి కేసులు పెరిగాయని వెల్లడించింది.

జ్వరం మూడు రోజుల పాటు, దగ్గు మూడు వారాల పాటు కొనసాగుతుందని తెలిపింది. "యాంటీబయాటిక్స్ ను విచక్షణారహితంగా వాడొద్దని సూచించింది." వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఈ రోగాలు వస్తు న్నట్లు తెలిపింది. రోగ లక్షణాలకు మాత్రమే చికిత్స చేయాలని వైద్యు లకు సలహా ఇచ్చింది. పిల్లలు, పెద్దలు, గర్భిణుల్లో బాధితులు ఎక్కువగా ఉండటంతో వారు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అస్తమా రోగులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. హెచ్ 1ఎన్1 తో పాటిస్తే హెచ్3ఎన్2 వైరస్ వల్ల ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని వైద్యులు చెప్పుతున్నారు.

అవరిశుభ్రత వల్ల కేసుల సంఖ్య మరింత పెరుగుతున్నదని అంటున్నారు.

పాటించాల్సినవిజాగ్రత్తలు:

చేతులను సబ్బు, నీళ్లతో కడుక్కోవాలి. వ్యాధి లక్షణాలు కనిపిస్తే మాస్క్ ధరించాలి. రద్దీ ప్రదేశాల్లో తిరగకూడదు, ముక్కు చీదినప్పుడు. దగ్గినప్పుడు నోటికి, ముక్కుకు చేతి రుమాలు లేదా చేయి అడ్డు పెట్టుకో వాలి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. కండ్లను, ముక్కును తాకవద్దు. ఒళు నొప్పులు, జ్వరానికి పారసిటమాల్ తీసుకోవాలి.

చెయ్యకూడని పనులు

కరచాలనం, ఇతర పలకరింపు, సంప్రదింపు పద్ధతులు, పబ్లిక్ ప్రదేశాల్లో ఉమ్మడం, వైద్యుడిని సంప్రదించకుండా యాంటిబయాటిక్స్, ఇతర మందుల వాడకం కలిసి భుజించడం, ఇతరులతో దగ్గరగా కూర్చోవడం.

వృద్ధుడిని కాపాడిన నగర పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ద్వారక పోలీస్ స్టేషన్ సిఐ సింహాద్రి నాయుడు, స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తుండగా నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక వృద్ధుడిని గుర్తించి అతన్ని ప్రశ్నించగా అ వ్యక్తి మతిస్థిమితం సరిగ్గా లేదని గుర్తించి అతనికి గుర్తున్న కొన్ని గుర్తుల ఆధారంగా వెంకటేష్ అను కానిస్టేబుల్ అతని అడ్రస్ కనుక్కొని, మధ్యాహ్నం 1.30 కు అతనిని జాగ్రత్తగా తీసుకొని వెళ్లి సూర్యాభాగ్ లో వుండే అతని కుటుంబసభ్యులకు అప్పగించారు.

వారి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడగగా ఈ రోజు ఉదయం 05:30 గంటల సమయంలో మానసిక పరిస్థితి సరిగ్గలేని తన తాత గారు ఇంట్లో లేకపోవడం గుర్తించి K.S ప్రత్యూష అనే మహిళ, వారి తాత గారి కోసం ఉదయం నుండి చుట్టుపక్కల వెతకగా, ఎక్కడా కనిపించకపోవడంతో తప్పిపోయినట్లు భావించి 2టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలనుకుంటున్నామని తెలిపారు.

సదరు వ్యక్తి కుటుంబసభ్యులు నగర పోలీస్ కమిషనర్ గారి వాట్సాప్ నంబర్ కు ఒక సందేశం ద్వారా విశాఖపట్నం సిటీ పోలీస్ డిస్పార్మెంట్ కు మరియు సిఐ సింహాద్రి నాయుడు గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం చేయండి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): మార్చి 8వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం పట్టణంలోని పిఎస్ఎన్ఎం హైస్కూల్లో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో మహిళా సాధికారత ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక పరిస్థితులపై చర్చి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన నాయకులు మరియు ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలియజేశారు.

ప్రఖ్యాతి చిత్రకారుడు దామెర్ల రామారావు జయంతి



చిత్రకళా రంగంలో ఆంధ్రుల ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దామెర్ల రామారావు 1897 మార్చి 8 న రాజమండ్రిలో జన్మించారు. పదేళ్ల వయసులోనే ఎన్నో అద్భుత చిత్రాలు గీశారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఆస్వాల్ జెన్సింగ్స్ కోట్టి వీరి చిత్రకళ ను మెచ్చి బొంబాయిలోని అర్ట్స్ కాలేజ్ లో చేరేలా ప్రోత్సహించారు. ఈయన అజంతా , ఎల్లోరా ,ఎలిఫెంటా గుహలు సందర్శనానికి వెళ్ళేటప్పుడు రామారావు ని తీసుకువెళ్లి అన్నీ చూపించారు.1915 లో రాజమండ్రి లో రామారావు తన మిత్రులతో కలిసి ఫైన్ అర్ట్స్ సొసైటీ ని స్థాపించారు.1922 లో కలకత్తా లో జరిగిన చిత్రకళా ప్రదర్శనలో వీరి ' బుష్పృ శృంగా భంగ ' చిత్రానికి ప్రథమ బహుమతిగా వైస్రాయ్ ఆఫ్ ఇండియా పతకం వచ్చింది. ఆ వైస్రాయ్ రామారావు ను స్వయంగా కలిసి వారి చిత్రాలను కొనుగోలు చేశారు. అమెరికాలో టొరంటో నగరానికి వెళ్లి ' సిద్ధార్థ రాగోదాయం ' అనే చిత్రానికి అంతర్జాతీయ బహుమతి ని అందుకున్నారు. వీరి గొల్లపడుచు , గోదావరి లోయ , ద్రోణుడు , కైకేయి , పేరంటం , కార్తీక పౌర్ణమి వంటి చిత్రాలు దేశవిదేశాలలో కళా ప్రియుల మనస్సులను దోచుకున్నారు. వీరు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి 28 ఏళ్ళ వయస్సు కే మళుచి వ్యాధికి గురై అర్ధాంతరంగా 1925 ఫిబ్రవరి 6 న కన్నుమూశారు.

డా.జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

ఇలా నిద్రపోతే గుండె సమస్యలు వస్తాయట.. జాగ్రత్త..

నేడు చాలా మంది గుండె సమస్యలతో కుప్పకూలుతున్నారు. పట్టుమని పాతికేళ్ళు దాటకుండానే తనువు చాలిస్తున్నారు. కొన్నిచోట్ల అయితే ఏకంగా 14, 15 ఏళ్ళ పిల్లలకే గుండెనొప్పులు వస్తున్నాయి. దీంతో గుండె విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండే అంత మంచిది. గుండె సమస్యలు రాకుండా ఉండలంటే ముందు నుంచి జాగ్రత్తగా ఉండాల్సిందే. అందులో ఒకటి మంచి ఆహారం, వ్యాయామం, నిద్ర.. అవును నిద్ర కూడా గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యం.

గుండె సమస్యలకి కారణంగా.. నిద్ర గురించి ఓ విషయం చెబుతున్నారు. అదేంటంటే.. హాయిగా నిద్రపోయినవారి గుండె ఆరోగ్యంగా ఉండని చెబుతున్నారు. మంచి నిద్ర, నిద్రలేమి, గురక, ఆలస్యంగా పడుకోవడం, పగటిపూట నిద్ర వంటి సమస్యలు అనేవి మగ, ఆడవారిలో గుండె సమస్యలకి కారణమవుతుందని చెబుతున్నారు.

నిద్రతో లింక్.. రెగ్యులర్‌గా సరైన నిద్రలేనివారు గుండె సమస్యలతో బాధపడుతున్నారని స్లీప్ యూనివర్సిటీ నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక సమస్యకి కారణంగా మారుతుందని, అయితే నేడు గుండె సమస్యలు పెరుగుతూ సడెన్‌గా గుండెలు ఆగిపోతున్న నేపథ్యంలో ఈ విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

హాయిగా నిద్రపోతే ఆరోగ్యం.. ముఖ్యంగా స్లీప్ అప్నియా గుండె సంబంధ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుందని తెలుసు. కానీ, ఈ పరిశోధనలు ముందుగా అందర్నీ అలర్ట్ చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అన్ని వయసుల వారికి నిద్ర అనేది చాలా ముఖ్యమని చెబుతున్నారు నిపుణులు. ఆరోగ్యకరమైన స్లీపర్స్‌తో పోలిస్తే తక్కువ నిద్రపోయే మహిళలకి గుండె సమస్యలు వస్తున్నాయి.

ఫ్యూచర్ ప్రాబ్లమ్స్ గురించి.. గురక, నిద్రపోవడంలో ఇబ్బంది అనేది భవిష్యతలో వచ్చే సమస్యలకి సంకేతం. కాబట్టి హాయిగా నిద్రపోవాలని సూచిస్తున్నారు నిపుణులు. నిద్ర సరిగా రాకపోతే నిద్రలేమి సమస్యలు ఉంటే కచ్చితంగా డాక్టర్‌ని కలిసి ఆ సమస్యకి పరిష్కారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. కేవలం ఆరోగ్య సమస్యలే కాదు. కొన్ని అలవాట్లు కూడా నిద్రలేమి సమస్యకి కారణంగా మారుతుంది. అందులో ముఖ్యంగా గ్యాడ్జెట్స్ ఎక్కువగా వాడడం, స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండడం, ఒత్తిడి ఉంటున్నాయి. కాబట్టి ముందుగా పిటిస్సింటిని దూరం చేసుకోవాలి. పడుకోవడానికి ముందు గ్యాడ్జెట్స్ వాడకపోవడమే మంచిది. ఒత్తిడి తగ్గేందుకు ధ్యానం చేయడం అలవాటు చేసుకోండి.

పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగుతున్నారా..? ఈ సమస్యలు వస్తాయ్ జాగ్రత్త..!

పండ్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని మనకు తెలుసు. పండ్లలోని పోషకాలు.. అనారోగ్యాలు దరి చేరకుండా రక్షిస్తాయి. పండ్లలో ఆరోగ్యానికి అవసరమైన అన్ని రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. పండ్లు మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, ఫైబర్, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి. వీటిలో క్యాలరీలు, కొవ్వు, సోడియం తక్కువగా ఉంటాయి. ఫ్రూట్స్ తింటే ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయి. కానీ, పండ్లు తిన్న వెంటనే.. నీళ్లు తాగకూడదని చెబుతున్నారు. ఈ అలవాటు కారణంగా జీర్ణవ్యవస్థ మందగించి.. ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని అంటున్నారు. ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్. శ్వేతా మహాదిక్ పండ్లు తిన్న తర్వాత కలిగే దుష్ప్రభావాల గురించి మనతో షేర్ చేసుకున్నారు.

గ్యాస్ట్రిక్ సమస్య ఎదురవుతుంది.. పండ్లలో చక్కెర, ఈస్ట్ ఎక్కువగా ఉంటుంది. పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగితే.. కడుపులో ఉత్పత్తి అయ్యే జీర్ణ రసాలు ప్రశాంతంగా ఉంటాయి. కడుపులో కార్బన్ డయాక్సైడ్, ఆల్కహాల్స్ ఉత్పత్తి అవుతాయి. దీని కారణంగా గ్యాస్ట్రిక్ సమస్య వచ్చే అవకాశం ఉంది.

pH స్థాయిలపై ప్రభావం పడుతుంది.. పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. పుచ్చకాయ, కర్బూజా,కీరా, నారింజ , స్ట్రాబెర్రీ తిన్న తర్వాత.. నీళ్లు తాగితే శరీరంలోని జీర్ణవ్యవస్థను దెబ్బతీసేలా చేస్తాయి. పండ్లు తిన్నా తర్వాత.. నీళ్లు తాగితే జీర్ణవ్యవస్థలోని pH స్థాయి మారుతుంది. దీనికారణంగా.. కడుపులో యాసిడ్స్ తక్కువగా విడుదల అవుతాయి. దీని వల్ల.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది.

జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది.. పండ్లలోని నీటి పరిమాణం, పండ్లు తిన్న తర్వాత మనం త్రాగే నీటి పరిమాణం జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తుంది. ఇది గ్యాస్ట్రిక్, ఎసిడిటీని పెంచుతుంది. పండ్లు తిన్న తర్వాత ఒక గంట వరకు నీళ్లు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణరసాలను డైల్యూట్ చేస్తుంది.. పండు తిన్న వెంటనే నీరు త్రాగితే.. కడుపులోని జీర్ణ రసాలు పలుచగా అవుతాయి. దీనికారణంగా కడుపులో మంట, ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

ఫుడ్ మగర్స్ పెరుగుతాయి.. పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. జీర్ణవ్యవస్థ క్రమంగా మందగిస్తుంది. జీర్ణం కాని ఆహారం చాలా వరకు కడుపులో మిగిలిపోతుంది. దీని కారణంగా శరీరంలో కొవ్వు పెరుగుతుంది. ఇది ఇన్సులిన్ బ్యాలెన్స్‌ను కూడా దెబ్బతీస్తుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి డయాబెటిస్, ఊబకాయం ముప్పు పెరుగుతుంది.

ఎండాకాలంలో ఖర్బూజా తీసుకుంటున్నారా?

వేసవికాలంలో ఖర్బూజ పండు విరివిగా దొరుకుతుంది. దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. దీంట్లో దాదాపు 92 శాతం నీరుండటంతో వేసవి తాపం తగ్గించుకోవడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. శరీరంలో వేడిని, అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

ఖర్బూజ పండులో ఉన్న విటమిన్ సి రోగనిరోధకశక్తిని పెంచుతుంది. బీటాకెరోటిన్ క్యాన్సర్ బారిన పడిన కణాలను తగ్గిస్తుంది. శరీరంలో తెల్ల రక్తకణాలు వృద్ధి చెందేలా చేసి రక్తంలో ఎటువంటి ఇన్ఫెక్షన్స్ లేకుండా చూస్తుంది. విటమిన్ ఏ ఎక్కువగా ఉంటుంది. దీంతో కంటి సంబంధిత సమస్యలను దూరం చేసి కంటిచూపు బాగుండేలా చేస్తుంది. వడదెబ్బ నుంచి తప్పించుకోవడానికి ఖర్బూజ బాగా ఉపయోగపడుతుంది. ఈ పండులో విటమిన్ కె, విటమిన్ ఇ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల ప్రత్యుత్పత్తి వ్యవస్థ మంచి పనితీరు కనపరచడంతో రక్తప్రసరణ బాగా జరుగుతుంది.

ఖర్బూజలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉంటుంది. ఇది గుండెకు న్యూట్రియన్స్ ను అందజేస్తుంది. అంతేకాకుండా పొలెట్ ఉండటంతో గుండె జబ్బుల నుంచి కాపాడుతుంది. తక్కువ కెలోరీస్ ఉంది పీచు ఎక్కువగా ఉండటంలో బరువును సులభంగా తగ్గిచ్చు. ఖర్బూజ జ్యూస్ తాగడంవల్ల మెదడుకు ఆక్సిజన్ సరఫరా బాగా జరుగుతుంది. ఒత్తిడి తగ్గి నిద్ర బాగా పడుతుంది. క్రమం తప్పకుండా దీన్ని తీసుకుంటుంటే రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుంది. కిడ్నీలో రాళ్లను సైతం కరిగించడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. ఈ పండులో ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండటం వలన గర్భిణులకు ఎంతో మేలు. అంతేకాకుండా బిడ్డ ఎదుగుదలకు బాగా తోడ్పడుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు పీనట్ బట్టర్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు!

వేరుశెనగ వెన్న అనేది వేరుశెనగ నుండి తీసుకోబడిన ఒక రకమైన ఆహార ఉత్పత్తి. వేరుశెనగ వెన్నను అన్ని వయసుల వారు ఇష్టపడతారు. బంక లేని రూపంలో వేరుశెనగ వెన్న తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

చిరుతిళ్లు మరియు రొట్టెలపై చినుకులు వేస్తే వేరుశెనగ వెన్న చాలా రుచిగా ఉంటుంది. అయితే, మధుమేహ వ్యాధిగ్రస్తులు వేరుశెనగ వెన్న తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఈ పోస్ట్‌లో మధుమేహ వ్యాధిగ్రస్తులు వేరుశెనగ లేదా వేరుశెనగ వెన్న తినేటప్పుడు ఎలా జాగ్రత్తగా ఉండాలో చర్చిస్తుంది.

ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అవసరం సాధారణంగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి కాబట్టి మధుమేహం ఉన్నవారు పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు ఎక్కువగా తినడం వల్ల ఎక్కువ కాలం ఆకలిగా అనిపించకుండా ఉంటుంది. కాబట్టి మధ్యలో చిరుతిండి తినాలని అనిపించదు.

వేరుశెనగ వెన్న ప్రేమికులు దీనిని తమ రోజువారీ అల్పాహారంలో చేర్చుకోవచ్చు. ఎందుకంటే చక్కెర మరియు ఉప్పు లేని ఆర్గానిక్ పీనట్ బటర్ వంటి ఆహారాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరిన్ని ప్రయోజనాలను అందిస్తాయి.

వేరుశెనగ లేదా వేరుశెనగ వెన్న మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి, అయితే అవి కొన్నిసార్లు వాటికి అలెర్జీని కలిగిస్తాయి. అటువంటి అలర్జీ ఉన్న మధుమేహ రోగులు వేరుశెనగ వెన్నని తీసుకునే ముందు వైద్య సలహా తీసుకోవాలి.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు వేరుశెనగ వెన్న ఎందుకు గొప్ప ఆహారం? శెనగపిండి మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. వేరుశెనగ మరియు వేరుశెనగ వెన్న రెండూ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. కాబట్టి వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయి పెరగదు. శనగలు శరీర బరువును కాపాడతాయి. ఇది డయాబెటిక్ రోగుల ఆహారంలో కూడా నియంత్రణను అందిస్తుంది.

మధుమేహాన్ని తగ్గించడంలో వేరుశెనగ 25 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు వేరుశెనగ వెన్న తినడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను విజయవంతంగా నిర్వహించారని కనుగొన్నారు. అలాగే, సరైన ప్రిస్క్రిప్షన్ మందులు మరియు ఫైబర్-రిచ్ వేరుశెనగ వెన్నని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వారు ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించగలుగుతున్నారని మరియు వారి రక్తంలో

చక్కెర స్థాయిలను మెరుగ్గా నియంత్రించగలుగుతున్నారని అధ్యయనం నిర్ధారించింది. వేరుశెనగ వెన్న 14 పాయింట్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. కాబట్టి దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయి పెరగదు. వేరుశెనగలను వాటి సువాసన కోసం మన వంటలలో కూడా చేర్చవచ్చు. అదేవిధంగా, వేరుశెనగలను పరిమితం చేయబడిన కార్బోహైడ్రేట్ ఆహారం కోసం భర్తీ చేయవచ్చు.

సాధారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, గుండె మరియు దాని ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించి, 100 శాతం సహజంగా తయారుచేసిన ఆర్గానిక్ వేరుశెనగ వెన్న వంటి ఆహారాలను ఎక్కువగా తినాలి.

డయాబెటీస్ పేషెంట్లు ఐస్ క్రీం ను తినొచ్చా?

డయాబెటిస్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది దీనిబారిని పడుతున్నారు. ఇది ఒక అంటువ్యాధిలానే వ్యాపిస్తోంది. డయాబెటిస్ ఒక్కసారి వచ్చిందంటే ఇక అది పూర్తిగా తగ్గే ప్రసక్తే ఉండదు. మనం చేయాల్సిందల్లా దానిని కంట్రోల్ లో ఉంచడమే. ఇందుకోసం డయాబెటిస్ పేషెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా జాగ్రత్తపడాలి. ఇందుకోసం ఫుడ్ విషయంలో కేర్ ఫుల్ గా ఉండాలి. ఎందుకంటే కొన్ని రకాల ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను అమాంతం పెంచేతాయి. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలు తినకుండా ఉండాలని ఇందుతుంటారు. సిడిసి ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్ లో 37 మిలియన్లకు పైగా ప్రజలు డయాబెటిస్ తో నివసిస్తున్నారు. సుమారు 100 మిలియన్ల అమెరికన్లకు ప్రీడయాబెటిస్ ఉంది.

ఇకపోతే మండే ఇది ఎండాకాలం. ఈ సీజన్ లో చల్లని కూల్ డ్రింక్స్ .. లేదా తీయగా, చల్లగా, టేస్టీగా ఉండే ఐస్ క్రీంను పక్కాగా తినాలనిపిస్తుంది. మండుతున్న ఎండలకు ఐస్ క్రీం ను తింటే శరీరం కాస్త చల్లబడుతుంది. ఐస్ క్రీంలో చక్కెర ఉంటుంది. మిగతా వాళ్ల సంగతి పక్కన పెడితే షుగర్ ఉండే ఐస్ క్రీం ను డయాబెటిస్ పేషెంట్లు తినొచ్చా? లేదా? అన్నఅనుమానాలు పక్కాగా పుట్టుకొస్తాయి. ఐస్ క్రీమ్ లో కార్బోహైడ్రేట్స్ కూడా ఉంటాయి. కాబట్టి దీన్ని తింటే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయన్నది నిజం. అయినప్పటికీ.. ఐస్ క్రీం ను తక్కువగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఏం పెరగవని నిపుణులు చెబుతున్నారు.

డయాబెటిస్ పేషెంట్లు మూడు వారాలకు ఒకసారి ఒక చిన్న స్కూప్ ఐస్ క్రీం తినొచ్చు. అన్నట్మేమ్, మన్నిటోల్ లేదా సార్బిటాల్ కలిగిన ఐస్ క్రీములు ఇతర స్వీటెనర్ల కంటే రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అవకాశం తక్కువ. అలాగే ఐస్ క్రీమ్ లోని ప్రొటీన్, కొవ్వు రక్తంలో చక్కెర శోషణను మందగించడానికి సహాయపడుతుంది.

డయాబెటిస్ ఉన్నవారు ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్న ఆహారాలను తింటే మంచిది. ఐస్ క్రీం వంటి చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తినకూడదు. డయాబెటిస్ ఉంటే ఐస్ క్రీం ఎంచుకునేటప్పుడు కొన్ని విషయాలను గుర్తించుకోవాలి.

చక్కెర, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉన్న ఐస్ క్రీంను ఎంచుకోండి. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెరను పెంచే అవకాశం ఉండదు. కొన్ని బ్రాండ్లు ఎరిథ్రిటాల్, మాంక్ ఫ్రూట్ లేదా స్టెవియా వంటి పోషకేతర స్వీటెనర్లతో తయారుచేస్తారు. ఇవి కొంతమందిలో జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.

బరువు తగ్గాలని తక్కువ కార్బ్ ఫుడ్ ను తింటున్నారా..? అయితే మీకు ఈ సమస్యలు రావడం ఖాయం..!

కార్బోహైడ్రేట్లు ఆకలిని పెంచేస్తాయి. బరువు పెరగడానికి దారితీస్తాయి. బరువు తగ్గడాన్ని మరింత కష్టతరం చేస్తాయి. మనల్ని అలసిపోయేలా చేస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ దీనిలో నిజం లేదని నిపుణులు చెబుతున్నారు. అవును కార్బోహైడ్రేట్లు మన శరీరానికి ప్రధాన శక్తి వనరుగా పనిచేస్తాయి. ఎన్నో విటమిన్లు, ఖనిజాల సంపర్కానికి సహాయపడతాయి. బరువు తగ్గాలని కార్బోహైడ్రేట్లను తక్కువగా తీసుకుంటే మీకు ఎన్నో అనారోగ్య సమస్యలు రావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మనకు పిండి పదార్థాలు ఎందుకు అవసరం? మన శరీరం సరిగ్గా పనిచేయడానికి అవసరమైన మూడు ముఖ్యమైన మాక్రోన్యూట్రియెంట్లలో కార్బోహైడ్రేట్లు ఒకటి. ఇవి శరీరానికి గ్లూకోజ్ ను ఇస్తాయి. ఇది శారీరక విధులు, శారీరక శ్రమను నిర్వహించడానికి శక్తిగా మారుతుంది. అయినప్పటికీ.. బరువు తగ్గడానికి లేదా ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కార్బోహైడ్రేట్లను తగ్గించాలి లేదా పూర్తిగా నివారించాలని చాలా మంది సిఫార్సు చేస్తుంటారు. పిండి

పదార్థాలను తగ్గించడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. పిండి పదార్థాలను పూర్తిగా నివారించడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ లో ఒక అధ్యయనం ప్రకారం.. తక్కువ కార్బోహైడ్రేట్ ఆహారాన్ని తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ల ప్రమాదం పెరుగుతుంది. అలాగే, కార్బోహైడ్రేట్లను పరిమితం చేయడం తక్కువ ఆయుర్దాయంతో ముడిపడి ఉంటుంది. కానీ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళలో ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అసలు లో కార్బ్ డైట్ వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయంటే..

అలసట: కార్బోహైడ్రేట్లను తగ్గించడం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది. మన శరీరానికి కార్బోహైడ్రేట్లే ప్రధాన శక్తి వనరు. ఇది లేకపోతే కొవ్వు, ప్రొటీన్ వంటి ఇతర వనరులను ఆశ్రయించాలి. కీటోసిస్ అని పిలువబడే ఈ ప్రక్రియ ప్రజలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే ఇది శరీరంలో అలసట, మగతకు కారణమవుతుంది. అంతేకాదు ఏకాగ్రతను తగ్గిస్తుంది. వ్యాయామం వంటి రోజువారీ పనులలో కూడా పాల్గొనలేరు.

ఆకలి పెరగడం: పిండి పదార్థాలను నివారిస్తే కూడా ఆకలి కోరికలు బాగా పెరిగిపోతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి పిండి పదార్థాలు చాలా అవసరం. ఇవి లేకుండే రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి, ఇది ఆకలి కోరికలను పెంచుతుంది. ఇది అతిగా తింటే బరువు పెరిగిపోతారు.

మలబద్ధకం: పిండి పదార్థాలను నివారించడం వల్ల కలిగే దుష్ప్రభావాలలో మలబద్ధకం కూడా ఉంది. పిండి పదార్థాలు ఫైబర్ ను అందిస్తాయి. ఇది జీర్ణక్రియను నియంత్రించడానికి, పేగులు సజావుగా కదలడానికి సహాయపడుతుంది. తగినంత ఫైబర్ లేకపోతే మీరు మలబద్ధకం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలు వస్తాయి.

పోషక లోపం: పిండి పదార్థాలను నివారించడం కూడా పోషక లోపాలకు దారితీస్తుంది. పిండి పదార్థాలు ఎన్నో రకాల ఆహారాలలో ఉంటాయి. ఇవి విటమిన్లు, ఖనిజాలు వంటి ఇతర ముఖ్యమైన పోషకాలను కూడా కలిగి ఉంటాయి. ఇలాంటి ఆహారాలను పూర్తిగా నివారిస్తే ముఖ్యమైన పోషకాలను పొందలేరు. పోషక లోపం ఎన్నో అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

భోజనానికి ముందే స్వీట్స్ తినాలి

అన్నదానం, రెస్టారెంట్లు, హోటల్స్‌లో అన్నం వడ్డించే ముందు తీపి రుచి చూస్తారు. ఇది కొత్త పరిచయాలకు ప్రతీక మాత్రమే కాదు. ఈ విధమైన ఆహారపు అలవాట్లలో ఆరోగ్యానికి సంబంధిన సీక్రెట్ కూడా ఉన్నది. స్వీట్స్‌ను ఆహారానికి ముందు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆహారం తీసుకున్న తర్వాత చివరిగా స్వీట్స్‌ను అన్నలు తీసుకోకూడదని వారంటున్నారు. ఆహారం తీసుకునేందుకు ముందుగా ఆకలి కారణంగా పొట్టలో గ్యాస్ అధికంగా వ్యాప్తిస్తుంది. అలాంటి సమయంలో స్వీట్స్ తీసుకోవడం ద్వారా ఆ గ్యాస్ ప్రభావం మెల్లగా తగ్గిపోతుంది. ముఖ్యంగా పండ్లు తినకోవడానికి ముందు కూడా స్వీట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహారం జీర్ణమైన తర్వాత పొట్టలో మెరుగైన జీర్ణక్రియ, పోషకాహారం కోసం మీ భోజనాన్ని స్వీట్‌లతో ప్రారంభించాలని ఆయుర్వేదం సూచిస్తోంది నిపుణులు సూచిస్తున్నారు. తీపి పదార్థాలను తిన్నపుడు అవి జీర్ణం కావడానికి సమయం ఎక్కువ పడుతుంది. కాబట్టి భోజనం తరువాత స్వీట్స్ తింటే మన జీర్ణశక్తి మందగిస్తుంది. ఫలితంగా ఆహారం సరిగా జీర్ణం కాదు. ఆహారం జీర్ణమైన తర్వాత పొట్టలో నిల్వ ఉండే వ్యర్థాలతో ఏర్పడే వ్యాధుల సంఖ్య అధికమైపోతున్నాయని అందువల్ల భోజనానికి ముందే స్వీట్స్‌ను తీసుకోవడం ద్వారా గ్యాస్ట్రిక్ సమస్యలు దూరం చేసుకోవచ్చునని అంటున్నారు.

నూతన జన ఔషధి పథకాన్ని వివరించిన ప్రధానమంత్రి

విజయవాడ, (పీఎబీ): పీఎమ్ భారతీయ జన్ ఔషధి పరియోజన (పీఎమ్ బిజెపి) యొక్క కార్యసిద్ధులు ఎంతో సంతృప్తికరం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ పథకం వైద్య చికిత్స కు అయ్యే ఖర్చుల విషయం లో దేశం లోని కోట్ల కొద్దీ ప్రజల ను ఆందోళనల బారి నుండి విముక్తం చేయడం ఒక్కటే కాకుండా వారి జీవనాల ను సులభతరం గా కూడా మార్చివేసింది అని నరేంద్ర మోదీ అన్నారు.

రసాయనాలు మరియు ఎరువులు శాఖ కేంద్ర మంత్రి డాక్టర్ శ్రీ మన్ సుఖ్ మాండవియ దేశ ప్రజలు ఈ రోజు న అయిదో జన్ ఔషధి దివస్ ను జరుపుకొంటున్న సంగతి ని అనేక ట్వీట్ లలో తెలియ జేశారు. ఈ పథకం భారతదేశం లో సామాన్య ప్రజానీకం జీవనం లో ఒక ప్రత్యక్ష సకారాత్మక ప్రభావాన్ని కలుగజేసింది. దేశం లో 12 లక్షల మంది కి పైగా పౌరులు జన్ ఔషధి కేంద్రాల ద్వారా ప్రతి నిత్యం మందులు ను కొనుగోలు చేస్తున్నారు. ఆ కేంద్రాల లో మందు లు బజారు ధర కంటే 50 శాతం నుండి 90 శాతం వరకు చౌక గా దొరుకుతున్నాయి.

కేంద్ర మంత్రి ట్వీట్ లకు ప్రధాన మంత్రి ప్రతిస్పందిస్తూ - "భారతీయ జన్ ఔషధి పరియోజన యొక్క కార్యసిద్ధులు చాలా సంతోషాన్ని కలుగజేస్తున్నాయి. దీనితో చికిత్స సంబంధి ఖర్చుల విషయం లో దేశం లోని కోట్ల మంది కి బాధలు దూరం కావడం ఒక్కటే కాకుండా, వారి జీవనం సైతం సులభతరం గా మారింది." అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఫిలిప్పీన్స్ లో భారీ భూకంపం

పసిఫిక్ మహా సముద్ర దేశాల్లో భూకంపాలు సర్వసాధారణం. తాజాగా ఫిలిప్పీన్స్ దక్షిణ భాగంలో భారీ భూకంపం సంభవించింది. రాజధాని మనీలా కూడా భూకంప ప్రభావానికి గురైంది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 6.0గా నమోదైంది. దాదాపు అర నిమిషం పాటు భూమి కంపించింది. భూకంప కేంద్రం మిండానావో బలాంగ్ లోని దావో డి ఓరో ప్రావిన్స్ లో 38.6 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్ జీఎస్) వెల్లడించింది.

ఫిలిప్పీన్స్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

ఇండియన్ రైల్వేస్
రక్షిత కుటుంబ వైద్య సహాయము, ఇండియన్ రైల్వేస్ మెడికల్ అటెండెంట్ స్కీమ్
www.scrailwayindia.org.in మరియు www.indianrailways.gov.in

ఈ-టెండరు నోటీసు అత్యవసరపు గ్లోబల్
http://ireps.gov.in ద్వారా

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు దిగువ తెలిపిన మేజర్ కొరకు సింగిల్ స్టేజ్డ్ టెండరింగ్ విధానంలో ఈ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. టెండర్ నెం. : ఎ/క్వి29/టీఆర్డీ/ఎస్/26/2022-2023 పని పేరు : టెండరు నెం. ఎ/క్వి.29/టీఆర్డీ/ఎస్/26/2022-2023 తేదీ : 07.03.2023:

ప్రైవేట్ కొరకు పవర్ సప్లై సప్లిఫై ఫ్యాక్టరీస్ ఆమోదించే చేయుట. (రి.11.05.36.22.3.54.009). అంచనా విలువ (రూ.): 2.05.95.152.45 పూర్తి చేయు కాలము:- 90 రోజులు. మూసివేయు తేది : 28.03.2023 గం. 15:00లకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరములకు వెబ్సైట్ http://ireps.gov.in నందు లాగిన్ అవ్వండి.
2) టెండరుదారులు ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే పాల్గొనవలెను. మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
3) టెక్నికల్ బిడ్ టెండరుదారులందరూ టెండరు ఫారం వెల మరియు ధరావతు సొమ్మును ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా మాత్రమే చేయవలెను.
4) ఎల్ 1 టెండరును చూపుతూ ఈ సందర్భము రద్దు చేయు అధికారము రైల్వే పాలనాధికారులదే ఉన్నది.
5) టెక్నికల్ టెండరుదారులందరూ ఇంపోర్టెడ్ బిడ్డింగ్ సంబంధిత పాలిసీ తమ ఆఫర్‌లో జాబితా సమర్పించవలెను.
6) పై టెండరును టెండరుదారుడు (ఎలక్ట్రిక్ ద్వారా మాత్రమే బిడ్ చేయుచూ) ఫైనల్ ఈ సందర్భము కలదనేమో చూచుకొనుట కొరకు టెండరు ముగించు ముందు రోజు వరకు టెండరుదారులు వెబ్సైట్ గమనించవలెను.

ఎస్.సీ.డీ.ఇంజనీర్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టీఆర్డీ, సికింద్రాబాద్

టీ.నోటీస్ నెం. ఎ/క్వి.29-టీఆర్డీ-టీ.ఎస్.ఎస్/టీ-23-22-23 తేదీ. 06.03.2023

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ పనకరం చేసిన వారు బిడ్‌కోటేషన్ ద్వారా టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. టెండరు నెం. : ఎ/క్వి.29-టీఆర్డీ-టీ.ఎస్.ఎస్-23-22-23 పని వివరణ: విజయవాడ డివిజన్- ప్రైవేట్ కొరకు పవర్ సప్లై సప్లిఫై ఫ్యాక్టరీ సింగిల్‌గేమ్ ఆమోదించే చేయుట. అంచనా విలువ (రూ.): 1.05.56.560/- పూర్తి చేయు కాలము:- 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ (ధరావతు) (EMD): 2.02.800/-

క్ర.సం.: 1. టెండరు ఫారం వెల (రూ.): లేదు ముగించు తేదీ: 31.03.2023 గం. 15.00 లకు.

ఎస్.సీ.డీ.డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టీఆర్డీ, విజయవాడ

A0334

టెండరు షరతులు/వివరాలు/ బిడ్డింగ్‌కొరకు, మరియు టెండరు దాఖ్యుమెంట్స్ వెబ్‌సైట్‌లో కొరకు వెబ్‌సైట్ "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

వైవిధ్యంగా , వినూత్నంగా, మహిళా దినోత్సవ వేడుకలు

విజయనగరం, మార్చి 07 : జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎప్పుడూ జరిగే వేడుకలకు భిన్నంగా కొంత వైవిధ్యంగా, వినూత్నంగా ఈ వేడుకలు నిర్వహించారు. పట్టణ ప్రధాన కూడళ్ళ మీదుగా సుమారు 5 వేల మహిళలతో మానవ హారంగా ఏర్పాటయ్యారు. పెళ్లి పద్దు, విద్య ముద్దు , బాలికలను తల్లులుగా మార్చవద్దు వంటి నినాదాలతో పెద్ద ఎత్తున బాల్య వివాహాల పై అవగాహన కలిగించారు. మర్చి 8 హోలీ సందర్భంగా సెలవు కావడం తో, అందరూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో 7వ తేదీనే వేడుకలను నిర్వహించారు. మానవహారంలో ఉదయం 8 గంటలకే పెద్ద ఎత్తున మహిళలు, బాలికలు హాజరు కాగా, కలెక్టర్, ఎస్.పి ఓపెన్ టాప్ వాహనం పై అర్యంతం ప్రయాణిస్తూ , అందరిని పలకరిస్తూ మహిళల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం ఆనందగజపతి ఆడిటోరియం లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బాలికల విద్య అవశ్యకత, ఆరోగ్యం , కెరీర్ తదితర అమల పై చక్కలు అందించిన సందేశాలను ఆసక్తి కలిగించాయి. బాలికను చదివిద్దాం , బాలికను రక్షిద్దాం అనే అంశం పై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా బాల్య వివాహాలను నిరోధించడం లో కృషి చేసిన వారికి, నభి సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. తొలుత ఆనంద గజపతిఆడిటోరియం వద్దనున్న తెలుగుతల్లి విగ్రహానికి కలెక్టర్, ఎస్.పి., జె.సి. పూలమాలలతో అలంకరించారు.

సమాజ నిర్మాణం లో మహిళలే కీలకం

మహిళ అంటే చిన్న చూపు తగదని, సమాజ నిర్మాణం లో మహిళలదే కీలక పాత్ర యని, చిన్న ప్రయత్నమే అయినా పెద్ద ఫలితాన్ని ఇస్తుందని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి పేర్కొన్నారు. పెళ్ళితోనే జీవితాలు బాగుపడతాయి అనే ఆలోచన మారాలని, అనుకోని పరిస్థితులు ఎదురైతే నిలదొక్కుకుని ఉండేందుకు విద్య మాత్రమే ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు భావించాలని అన్నారు. అమ్మాయులు ఆత్మబలం తో ముందుకు వెళ్ళడానికి కావలసిన శక్తి చదువు వలన మాత్రమే లభిస్తుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడానికే ఈ మహిళా దినోత్సవాన్ని అందరిని భాగస్వామయం తో చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ పేరు పేరున అభినందనలని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయవద్దని, ఆడ, మగ వివక్ష వద్దని, ఇప్పటికే అమ్మాయిల శాతం తగ్గుతోందని, ఇది సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో నున్న 50 మంది మహిళా పారిశ్రామిక వేత్తల విజయగాథలను ముద్రించిన పుస్తకాలను కలెక్టర్, ఎస్.పి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని వెబ్సైటు లో పెడుతున్నామని, ఈ స్ఫూర్తి తో వచ్చే మహిళా దినోత్సవానికి ఈ 50 మంది 500 మంది కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మహిళలు తమ ఆరోగ్యం కోసం కొంత సమయం కేటాయించాలి

మహిళలు తన కుటుంభ సభ్యుల ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యత తన ఆరోగ్యానికి ఇవ్వడం లేదని, రోజులో కొంత సమయాన్ని వారి కోసం కేటాయించుకోవాలని జిల్లా ఎస్.పి దీపిక తెలిపారు. చిన్న పిల్లల్లో భార్యలుగా మార్చవద్దనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. భార్యా భర్తల కేసులు తగ్గాలంటే మహిళలు తమ కాళ్ళ పై తాము బ్రతికే శక్తిని పొందాలన్నారు. 498 ఏ కేసు లలో 60 శాతం వరకు మహిళలే నేరస్తులుగా ఉంటున్నారని, ఇది తగ్గాలని, మనం ఎదుట వాళ్ళని ఎలా చూస్తే మనల్ని అలాగే చూస్తారని అనుకోవాలని, మహిళల ప్రవర్తన ఒకరికి సహాయ పడే విధంగా ఉండాలని అన్నారు.

ఆడపిల్లల చదువుతో సమాజాన్నే మార్చవచ్చు

ప్రముఖ వైద్యులు డా. సమీర్ నందన్ మాట్లాడుతూ చదువు జీవితాన్ని నిలబెడుతుందని, మహిళలకు గౌరవాన్ని తెచ్చి పెడుతుందని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కలిగిస్తుందని అందుకే చదువుకు పెద్ద పీట వేయాలని తెలిపారు. చదువు ఒక కన్ను అయితే ఆరోగ్యం మరో కన్ను వంటిదని, తల్లి బలంగా లేకపోతే పుట్టే బిడ్డలు బలహీనంగా పుడతారని, అందువల్ల సమాజమే బలహీనమవుతుందని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. బాలికలు చదువు, ఆరోగ్యం ఎంత ముఖ్యమో చిన్న చిన్న కథల ద్వారా అందరికీ అర్థం అయ్యే రీతి లో సమీర్ నందన్ వివరించారు. ఆరోగ్యంగా ఉంటె మనసు బాగుంటుందని, మనసు బాగుంటే చదువు కూడా బాగుంటుందని, పిల్లలు ప్రతి రోజు కనీసం 40 నిమిషాల పాటు వ్యాయామం చేయాలనీ , విటమిన్ డి లభించేలా ఎండ తగిలేల ఉండాలని అన్నారు. ఏ పని నైనా అంకిత భావంతో చేస్తే చేసే పని పూజ లా పవిత్రంగా ఉంటుందని, అప్పుడే పనిలో సంతృప్తి లభిస్తుందని , సంతృప్తి చెందితే మనశాంతి ఉంటుందని అన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విజయనగరం: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్ఆర్ క్రాంతిపథకం ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కల్యాణచక్రవర్తి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, విశాఖపట్నం ఎంఎస్ఎంఇ అభివృద్ధి సంస్థ, డిఆర్డిఏ ఆధ్వర్యంలో, స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో టెక్నాహాక మహిళా పారిశ్రామికవేత్తలకు మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. పారిశ్రామిక రంగంలో ఉన్న అవకాశాలు, కొత్తగా పరిశ్రమలను స్థాపించడం, రుణాలు పొందే విధానం, మార్కెటింగ్ తదితర అంశాలను ఈ వర్క్‌షాపులో వివరించారు. కొత్త పరిశ్రమల స్థాపనకు మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించి, రిజిస్ట్రేషన్లు చేశారు.

ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొనేందుకు, కొత్తగా పరిశ్రమలను స్థాపించుకొనేందుకు ఇప్పుడు ఎన్నో అవకాశాలు మన ముందు ఉన్నాయని ఆయన అన్నారు. పొదుపు సంఘాలకు ఇచ్చే బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి, ఉన్నతి, పిఎంఇజిపి, భాదీ బోర్డు తదితర సంస్థల ద్వారా రుణాలను పొంది, స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించుకోవచ్చని

సూచించారు. వీటిని వినియోగించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు.

ఎంఎస్ఎంఇ విశాఖపట్నం డెవలప్‌మెంట్ సెంటర్ ఎడి జె.చంద్రమౌళి మాట్లాడుతూ, పరిశ్రమలను స్థాపించుకొనేందుకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం ఎన్నో విధాలుగా సహకారం అందిస్తోందని చెప్పారు. అవసరమైన వారికి శిక్షణ ఇచ్చి, పరిశ్రమలను స్థాపించుకొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరిశ్రమలను స్థాపించడం ద్వారా, తాము అభివృద్ధి చెందడమే కాకుండా, మరికొంతమందికి ఉపాధిని కల్పించవచ్చునని సూచించారు.

మెప్మా పిడి సుధాకరరావు మాట్లాడుతూ, స్వయం ఉపాధికి ముందుకు వచ్చేవారికి రుణాలకు లోటు లేదని చెప్పారు. వివిధ ప్రభుత్వ సంస్థలనుంచే కాకుండా, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలనుంచి కూడా రుణాలను పొందవచ్చునని సూచించారు. పొదుపు సంఘాలకు కూడా పరిశ్రమల స్థాపనకు గరిష్ట రుణ పరిమితిని ప్రభుత్వం ఇటీవలే రూ.20లక్షలకు పెంచిందని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ పాపారావు మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహాన్ని అందిస్తోందని చెప్పారు. అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. కెవిఐసి జిల్లా కోఆర్డినేటర్ వి.ఆనంద్ మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను వివరించారు. పిఎంఇజిపి పథకం టెక్నాహాక పారిశ్రామికవేత్తలకు ఒక వరంగా పేర్కొన్నారు. ఈ పథకం క్రింద 35 శాతం సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. కాయిర్‌బోర్డు అధికారి, విశాఖ పోరామ్ ఇన్‌ఛార్జి వెంకటరామన్ మాట్లాడుతూ, వివిధ రకాల కాయిర్ ఉత్పత్తులు, వాటికి ఉన్న మార్కెటింగ్ అవకాశలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నూతన యూనిట్‌ను ఎంపిక చేసుకొని, మనోధైర్యంతో ముందడుగు వేయాలని కోరారు.

కార్యక్రమంలో ఎల్‌డిఎం శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ ఎపిడి సావిత్రి, ఇతర అధికారులు, సిబ్బంది, ఎంఎస్ఎంఇ సిబ్బంది, టెక్నాహాక మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

జిల్లా అధికారులు హాజరు తప్పనిసరి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అర్జీలు స్వీకరించారు. రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, ఇరిగేషన్, తదితర శాఖల సమస్యలుపై 204 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, ఉప కలెక్టర్ జి. జయదేవి, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్ పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మతల్లి గ్రామ దేవత పండుగలో టిడ్కో చైర్మన్ జమ్మానప్రసన్న ప్రచారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ముత్యాలమ్మ గ్రామ దేవత పండగ లో ఎమ్మెల్సీ ప్రచారం ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ చేపట్టారు. పర్య టనలో భాగముగా సీతానగరం మండలం, దయానిధి పురం బల్ల కృష్ణాపురం గ్రామ దేవత చిన్నమ్మతల్లి గ్రామ సర్పంచ్ తెంటు రాము నాయుడు నడిమింటి రామకృష్ణ గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఘనముగా నిర్వహించిన ముత్యా లమ్మ తల్లి గ్రామ దేవత పండుగకు ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఈ వేడుకల్లో గ్రామ యువకులతో మాట్లా డుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిఆధ్వర్యములో ప్రపంచములో ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన గ్లోబల్ ఇంవెస్ట్ మెంట్ సమ్మిట్ సమావేశములో ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం పారిశ్రామిక విధానము ప్రకటించినప్పటినుంచి రాయితీలు గానీ ఉన్నటువంటి అవకాశాలు గానీ ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసి ఆంధ్రప్రదేశ్ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు రావడంతో పాటుగా కొన్ని లక్షల కోట్ల పెట్టుబడులు రావడం దీనివలన ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాబోతున్నటు వంటి ఉద్యోగాల కల్పన గురుంచి ప్రభుత్వము అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషి విజయవంతమైనందున సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి ప్రోత్సాహక విజయవంతం కావాలని గ్రామ దేవతలా పండుగలో ప్రత్యేక ప్రార్థనలు చేయుట జరిగింది దేశములో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న మన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారే మరలా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి గా ఉండేవిధంగా ప్రజలందరూ ఆశీర్వదించాలని ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తవలస సుభద్ర సీతారాంపురం సర్పంచులు సింహాచలం జగన్నాధం వైస్ సర్పంచ్,యాళ్ళ రామినాయుడు రాధా క్రిష్ణ గ్రామ ముఖ్య ప్రజా ప్రతినిధులు,పెద్ద యెత్తున ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఆత్మాహుతి దాడి

బలూచిస్థాన్: పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఘటనలో 9 మంది పోలీస్ అధికారులు చనిపోయారు. బలోచిస్తాన్ రాజధాని క్వెట్టా సమీపంలోని సిబి పట్టణంలో పోలీస్ ట్రక్కును ఆత్మాహుతి దళ సభ్యుడు మోటార్ సైకిల్‌తో ఢీ కొట్టాడు. పేలుడు ధాటికి మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న వాహనాలు ధ్వంసమయ్యాయి. క్వెట్టా ప్రెస్‌క్లబ్ సమీపంలో షుహాదా ఇ అదాలత్ దగ్గర ప్రదర్శన జరుగుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. దాడికి తామే బాధ్యులమంటూ ఇప్పటివరకూ ఏ ఉగ్రవాద సంస్థా ప్రకటించుకోలేదు. పాక్ సైనికుల అరాచకాల నుంచి విముక్తి కోరుతూ బలోచిస్తాన్‌లో చాలా కాలంగా గెరిల్లా పోరాటాలు జరుగుతున్నాయి.

రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో నతమతమవుతున్న పాకిస్థాన్ ఉగ్రవాద దాడులతో తల్లడిల్లుతోంది. వరుసగా పేలుళ్లు జరుగుతుండటం మానవతావాదులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. బలూచిస్థాన్ లోని క్వెట్టా నగరంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతగల ప్రాంతంలో రెంట్రాజుల క్రతం భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో అనేకమంది గాయపడ్డారు.వారం క్రతం పెషావర్‌లో ఉన్న ఓ మసీదులో మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో తాలిబన్ సూసైడ్ బాంబర్ తనను తాను పేల్చుకోవడంతో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 170 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో అత్యధికులు పోలీసులే. ఈ దాడికి బాధ్యత తమదేనని తెహరీక్-ఈ-తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది.

తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్‌నెత్తిన మరో పిడుగు పడనుంది. ఇరాన్‌తో కుదుర్చుకున్న గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్ట్ సకాలంలో పూర్తయ్యే అవకాశం కనపడటం లేదు. దీంతో ఒప్పందం ఉల్లంఘించినట్లై ఇరాన్‌కు 18 బిలియన్ డాలర్ల మేరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పాక్ పబ్లిక్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆ దేశ నేషనల్ అసెంబ్లీకి తెలియజేసింది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా() ఆంక్షల నేపథ్యంలో గ్యాస్‌ప్రాజెక్ట్‌పై ముందుకెళ్తే శ్వేతసౌధం కన్నెర్ర చేసే అవకాశం ఉండటంతో పాక్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. దీంతో ప్రాజెక్ట్‌పై ముందుకెళ్లకుండా ఉండాలంటే ఇరాన్‌కు చెల్లించాల్సిన జరిమానాను అమెరికా ద్వారా సర్దుబాటు చేయించాలని పాక్ యోచిస్తోంది. అయితే ఇదేమంత సులభంగా నెరవేరకపోవచ్చని సమాచారం.మరోవైపు పాకిస్థానలో పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయి. సైన్యానికి కూడా ఆహారం అందని పరిస్థితి నెలకొంది. దీంతో పాకిస్థాన్ దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆహ్వార నిల్వలు కరిగిపోతున్నాయంటూ అనేక మంది ఫీల్డ్ కమాండర్లు క్వార్టర్ మాస్టర్ జనరల్‌కి లేఖలు రాశారు. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. సైన్యాధికారులతో ఆయన దీనిపై లోతుగా చర్చిస్తున్నారు. సరిహద్దుల్లో కాపలాకాస్తున్న సైనికులకు ఆహార పదార్థాల సరఫరాకు కొంత మేర గండిపడనుంది. తెహ్రీక్ ఎ తాలిబన్, బలోచిస్తాన్ రెబల్స్‌తో పోరాడుతున్న పాక్ సైనికులకు తాజా నిర్ణయం శాపంగా మారనుంది.

ప్రజల ప్రధాన ఆహారం అయిన గోధుమ పిండి అత్యధికులకు అందుబాటులో లేకుండా పోయింది. కొన్ని దుకాణాల్లో అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఆర్థిక సంక్షోభం రోజురోజుకీ తీవ్రమవుతుండటంతో దాని ప్రభావం వైద్య, ఆరోగ్య రంగాలపై అధికంగా కనిపిస్తోంది. ఆస్పత్రుల్లో అత్యవసర ఔషధాలే పాటు, ఇన్సులిన్, డిస్పిరిన్ వంటి కనీస మందులు కూడా లేకపోవడంతో రోగులు నరకయాతన పడుతున్నారు. మందుల తయారీకి అవసరమైన యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రేడియంట్స్ పదార్థాలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునేందుకు కనీస విదేశీ మారక ద్రవ్యం నిల్వలు లేవు. దీంతో స్థానిక ఫార్మసీ కంపెనీలు ఉత్పత్తిని బాగా తగ్గించేశాయి. మందులు లేక వైద్యులు ఆపరేషన్లను నిలిపివేశారు. బలూచిస్థాన్‌లోని ఏకైక క్యాన్సర్ ఆస్పత్రి అయిన సెనార్ ఆస్పత్రికి రెండు నెలలుగా మందులు సరఫరా కావడం లేదు. అక్కడి ఉన్న దాదాపు రెండు వేల మంది వ్యాధిగ్రస్తులు గత్యంతరం లేక ఇళ్లకు తిరిగివెళ్లిపోయారు. మందుల కొరత మరొక సమస్యకు దారి తీసింది. పని లేదన్న కారణంతో చాలా అస్పత్రుల్లో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ సమస్య విపత్తుగా మారకముందే జోక్యం చేసుకోవాలని ఇటీవల పాకిస్థాన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది.ఆహార కొరత, విద్యుత్ సంక్షోభానికి తోడు ప్రజలకు పాక్ ప్రభుత్వం పెట్రో షాక్ కూడా ఇచ్చింది. తాజాగా పెట్రో ధరలు అనూహ్యంగా పెంచేసింది.నగదు కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ కరెన్సీ విలువ భారీగా క్షీణిస్తోంది. డాలర్ మారకంలో దేశ కరెన్సీ విలువ ఇంతకు ముందెన్నడూ లేని కనిష్ట స్థాయికిదిగజారింది. నూతన మారకపు రేటు వ్యవస్థను ప్రారంభించిన 1999 నుంచి ఇప్పటి వరకు ఇంత భారీ స్థాయిలో రూపాయి విలువ క్షీణించలేదు. ఐఎంఎఫ్ నుంచి నిధులను పొందడానికి విధించిన షరతుల మేరకు డాలర్-రూపాయి మారకపు రేటుపై ప్రభుత్వం పరిమితులను తొలగించడం పాక్ రూపాయి విలువ క్షీణతకు దారితీస్తోంది.పాక్‌లో నెలకొన్న తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభాలకు.. విద్యుత్ సంక్షోభం కూడా తోడైంది. ఇప్పటికే తినడానికి తిండి కూడా దొరకక, గోధుమపిండి కోసం తొక్కిసలాటల్లో మరణాలు సంభవిస్తున్న దీనస్థితిలోకి చేరిన పాక్.. తాజాగా విద్యుత్ సంక్షోభంలోకి కూడా జారిపోయింది. దక్షిణ పాకిస్థాన్‌లోని నేషనల్ గ్రిడ్‌లో వైఫల్యం తలెత్తడంతో దేశంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

పెట్టుబడుల సదస్సు విజయవంతంపై అలజంగి వేడుక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా విశాఖలో మార్చి 3, 4 వ తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక రంగం కోసం సిద్ధంగా ఉన్న వనరులు, అవకాశాలను సీఎం వైస్ జగన్ సారథ్యంలో ప్రపంచానికి చూపించామని పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పేర్కొన్నారు. దేశంలోనే అత్యధిక వనరులన్న నగరంగా విశాఖ నిలుస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తెస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ పారిశ్రామిక దిగ్గజాలతో రాష్ట్ర ప్రభుత్వం 352 ఒప్పందాలతో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం సీఎం జగన్ గారి దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు. పార్వతీపురం లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం నాడు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమ్మిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులను గ్రౌండ్ చేయడం కోసం సీఎం జగన్ ప్రత్యేకంగా సీఎస్ హెరిదాలా ఐఏఎస్ అధికారులతో కూడిన స్పెషల్ కమిటీని నియమించినట్లు వివరించారు. ఈ కమిటీ పారిశ్రామిక వేత్తలకు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ వారం పెట్టుబడల సాకారంపై చీఫ్ సెక్రెటరీ స్థాయిలో సమీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతీ నెలలో కనీసం ఒక పరిశ్రమ స్థాపన చేసేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. భవిష్యత్తులో సీఎం జగన్ విశాఖ వచ్చే అంశం ఏకంగా ఢిల్లీలోనే ప్రకటించిన విషయాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తుచేసుకోవాలని కోరారు. ఏపీలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం నుంచి అందించే సహకారం, నైపుణ్యవంతమైన యువత అందుబాటుకు పారిశ్రామిక దిగ్గజాలకు గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా వివరించినట్లు తెలిపారు.ఏపీలోని సహజ వనరుల గురించి బయట ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు, తాజా పెట్టుబడులను పరిశ్రమల స్థాపన వరకు తెచ్చేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ పరిశ్రమల ద్వారా భవిష్యత్తులో 6 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. పారిశ్రామిక కేంద్రాలుగా నిలిచే దేశంలోని మూడు కీలక కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లడం ప్రస్తుత పెట్టుబడులకు శుభ పరిణామం అని పేర్కొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో సీఎం జగన్ బ్రాండ్.

యువ మఖ్యమంత్రిగా పారిశ్రామిక దిగ్గజాలను ఒక వేదిక పైకి చేర్చి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా వారిలో భరోసా నింపి భవిష్యత్తుకు హామీ ఇవ్వడం ద్వారానే రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన సాధ్యపడిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పేర్కొన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో స్థిర ప్రభుత్వంగా నిలవనున్న పరిస్థితిని పారిశ్రామిక వేత్తలు గుర్తించారని వివరించారు. సీఎం జగన్ పై ఉన్న నమ్మకం గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో బయట పడిందన్నారు. ఈ సమ్మిట్ ద్వారా సీఎం జగన్ బ్రాండ్ కనిపించిందని దేశమంతా విశాఖ సదస్సు గురించే మాట్లాడుకుంటోందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.

పరిశ్రమల స్థాపనకు 40 వేల ఎకరాలు సిద్ధం.

గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులను గ్రౌండ్ చేయడం కోసం ఇప్పటికే సుమారు 40 వేల ఎకరాలు స్థలాన్ని పరిశ్రమల స్థాపన కోసం సిద్ధంగా ఉంచినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎటువంటి వివాదాలు లేని భూమిని నిరంతర విద్యుత్, నీటి సరఫరాతో పారిశ్రామిక వేత్తలకు తమ ప్రభుత్వం అందిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన 23 ప్రభుత్వ శాఖల అనుమతులు కేవలం 21 రోజుల్లో సింగిల్ విండో ద్వారా అందిస్తున్నామన్నారు.

ఏపీలో పెట్టుబడల సాధన, పరిశ్రమల స్థాపన ప్రధాన అంశంగా తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ఏపీలో 14 పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులకు అనువైన పరిస్థితి ఉందని వివరించారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పుష్కలంగా వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఐటీ రంగంలో రూ. 35 వేల కోట్ల విలువైన ఒప్పందాలు జరిగాయని, వైజాగ్, క్రిసిటీ, తిరుపతిలో పెట్టుబడులకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నిర్ణీత సమయంలో పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల కల్పన జరగాలనే నిబంధన ప్రకారం ఒప్పందాలు జరిగాయని ఎమ్మెల్యే అలజంగి జోగారావు మీడియాకు వెల్లడించారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టుబడుల సదస్సు చూసిన తర్వాతైనా ప్రతి పక్ష పార్టీలో మార్పు వస్తుందని తాను అనుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. లోకేష్ వ్యాక్యాలపై ఎమ్మెల్యే స్పందిస్తూ గతంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడం లో విఫలం కావడం చేతనే నాడు పరిశ్రమల స్థాపన ప్రచారం చేసుకున్న విధంగా జరగలేదు అని తమ సీఎం వైస్ జగన్ పరిపాలన పై పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలగడం చేతనే ఇన్ని లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ మజ్జి శోభారాణి, స్టేట్ డైరెక్టర్లు జే శ్రీదేవి, చెవిటి వెంకటరమణ, మజ్జి నాగమణి, జేసీఎస్ కన్వీనర్లు గొర్లి మాధవరావు, బంకపల్లి వాసుదేవరావు, జి శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాధ రావు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరం కృష్ణమూర్తి, బి రామి నాయుడు, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీటీ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి 'చరుధాన్యాల' చిత్రపటాన్ని బహుకరించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి చిరుధాన్యాలతో ఉపయోగించి తయారుచేసిన చిత్రపటాన్ని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బహుకరించారు. ఇన్వెస్ట్మెంట్ సమిట్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తయారుచేసిన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని మంత్రి బహుకరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023 ని యూఎన్ఓ ప్రకటించిందని దీన్ని పురస్కరించుకొని తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమ శాఖ కమిషనర్ జి. సృజన ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ సత్యవతిని సత్కరించిన ఏపీడబ్ల్యూజేఎఫ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి రోటరీ క్లబ్. సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ జిల్లా పర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మొదటి సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ హాజరయ్యారు. అనంతరం బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీ సత్యవతిని ఫెడరేషన్ సభ్యులు శాలువతో సత్కరించి జ్ఞాపికను అంద చేసారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు , అనకాపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు , అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు కొండల రావు , కార్యదర్శి రామకృష్ణ , మరియు ప్రధాన కార్యవర్గ సభ్యులు ఈశ్వరరావు , రవికుమార్ ,వెంకటేష్ , నారాయణరావు , కాంతారావు ,శ్రీనివాస్ ,చక్రవర్తి , తదితరులు పాల్గొన్నారు.

తల్లి స్థానం భగవంతుని స్థానంతో సమానము

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలుగా పుట్టి నందుకు గర్వపడాలని, తల్లి స్థానం భగవంతుని స్థానంతో సమానమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంవిపి కాలనీలో ఉన్న సమత డిగ్రీ & పీజీ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి దీనికి ముఖ్య అతిథిగా నగర మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఎవరిపై ఆధారపడకుండా లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అంది పుచ్చుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. సమాజంలో అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నా గుండె ధైర్యంతో ముందుకు సాగాలని, అనుకున్న రంగాల్లో మరింత ముందుకు దూసుకువెళ్లి మహిళా శక్తిని చాటి చెప్పాలన్నారు. సమాజంలో మహిళలను గౌరవిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళా సంక్షేమమే ధ్యేయంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సాధికారతకు నిత్యం ప్రాధాన్యత కల్పిస్తున్నారు. మహిళలను కుటుంబ సారథులుగా చేయాలన్నదే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఇందులో భాగంగానే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ఎక్కువగా మహిళల పేరిటే అందిస్తుందన్నారు. మహిళల పేరిట ఇళ్ల స్థలం, అమ్మ ఒడి లాంటి గొప్ప పథకాలను అమలు చేస్తుందన్నారు. అపదలో చిక్కుకున్న మహిళలు సహాయం కోరిన వెంటనే అక్కడకు పోలీసులు చేరుకుని రక్షణ కల్పించే వ్యవస్థ కొరకు వినూత్నమైన ఫీచర్లతో,ఆధునిక సాంకేతిక వ్యవస్థతో రూపొందించిన"దిశ" మొబైల్ యాప్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆవిష్కరించారు అన్నారు. ఈ "యాప్ దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతూ జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులను పొందినన్నారు. దాదాపు కోటి మందికి పైగా మహిళలు ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఉపయోగించేలా రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఒక "రక్షా బంధనం"లా సోదరుడిగా నిలబడ్డారన్నారు.

ప్రతి మహిళా తన కుటుంబానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేమని, సమాజ అభివృద్ధిలోను, కుటుంబాలను తీర్చిదిద్దడంలోను మహిళల విధేయతకు విలువకట్టలేము అన్నారు అనంతరం విద్యార్థులకు అలిండియా యూనివర్సిటీ కబడ్డీ పోటీల విజేతలకు మేయర్ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సమత డిగ్రీ & పీజీ కాలేజ్ డీన్, కరస్పాండెంట్ ఎస్ విజయ రవీంద్ర, డైరెక్టర్ జ శ్రీనివాసరావు, రీసెర్చ్ హెడ్ ఎస్ మాధవి లత, డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో బిక్కవోలు ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గం ఎన్నిక జరిగింది. ఏపీడబ్ల్యూజెఎఫ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో మండలంలోని 25 మంది జర్నలిస్టులు సమావేశమై నూతన కమిటీ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కు టున్న సమస్యలపై చర్చించారు. ప్రెస్ క్లబ్ లోని సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తీర్మానించారు. అనంతరం నూతన కార్యవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని కలిసి దుశాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిక్కవోలు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో నే బిక్కవోలు ప్రెస్ క్లబ్ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. గత మూడేళ్ల కిందట ప్రెస్ క్లబ్ కార్యవర్గ ప్రమాణస్వీకారం సమయంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీ మేరకు స్థలం కేటాయించడంతో పాటు గ్రాసిం ఇండస్ట్రీస్ సహాయంతో భవనం నిర్మించి త్వరలో అందచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బిక్కవోలు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, అధ్యక్షులుగా షేక్ ఉస్మాన్ బాషా (జర్నలిస్ట్ నిఘా), కార్యదర్శి గా ఎం అశోక్ (TV 5), కోశాధికారిగా జ. సేమ సురేష్(సాక్షి), ఉపాధ్యక్షులుగా జి.భద్ర రావు(D5 న్యూస్), ద్వారంపూడి చైతన్య బుల్లి స్వామి రెడ్డి(ప్రజా కాంక్ష), జాయింట్ సెక్రటరీలుగా మండ ఆదిరెడ్డి (విశాఖ సమాచారం), కర్రి త్రినాథ్ రెడ్డి(భారత్ 180),ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వి.రవి బాబు(శ్వేత టీవీ), కార్యవర్గ సభ్యులుగా 17 మంది ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షునిగా సతీష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వైస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కడిమిశెట్టి సత్యనారాయణ (సతీష్) కు అనకాపల్లి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమించారు. ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పట్టణ వైస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజుకు, పార్టీ నాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డు వైపాపి కార్యాలయంలో పార్టీ నాయకులు సతీష్ కు సాలువ వేసి సత్కరించారు.

వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వ్యక్తిగత ఆరోగ్యంపై మహిళలు, యువతులు శ్రద్ధ వహించాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఫార్మశి విభాగం సమావేశ మందిరంలో మహిళా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించే దిశగా నడవాలన్నారు.

ఏయూ ఫార్మశి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులకు ఉపయుక్తంగా, ఆరోగ్యదాయకంగా నిలవే విధంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.

ఏపి చాంబర్స్ మహిళా విభాగం చైర్పర్సన్ ఏ.లీల రాణి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. మనం తీసుకునే ఆహారంలో మిల్లెట్స్ ఉండే విధంగా చూడాలని సూచించారు. అనంతరం డాక్టర్ విద్య కందూరి మోనోపాజ్ సమస్యలపై అవగాహన కల్పించారు. యోగా శిక్షకురాలు ఎం.లక్ష్మి శైలజ, పోషకాహార నిపుణురాలు టి.లావణ్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యురాలు ఆచార్య ఎ.కె.ఎం పవార్, ఐఎఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

AGARWAL MAHASABHA, VISAKHAPATNAM

(Regd. Society No : 619 / 1993)

Office : # 49-22-5, Sankaramatam Road, Visakhapatnam - 16

FREE DISTRIBUTION OF WHEEL CHAIR, WALKER & WALKING STICKS

Date & Time : 14.03.2023, Tuesday 9:00 a.m

Venue : Rajasthani Sanskritic Mandal, Maharani Peta, Visakhapatnam

Programme Co-ordinator : Sanjay Agarwal 92466 20123

ఉచిత పంపిణీ కార్యక్రమం 14.03.2023

మరిన్ని వివరాలకు, పేరు సమోదుకు : సంజయ్ అగ్రవాల్ 92466 20123

President : Bijendrakumar Gupta

Secretary : Devakinandan Khemka

Programme Chairman : Sumanprakesh Saraogi

Programme Co Chairman : Chandmal Agarwal

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488